@vaartanews @mvnewstv
మన మీ..
# వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
www.mivaartanews.com
TGBIL/25/A0512
హైదరాబాద్
మంగళవారం 25 ఆగస్టు 2026
సంపుటి : 02
సంచిక :54
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# తెలంగాణకు అవమానం

- అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణపై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం
- వ్యక్తిగా రేవంత్‌రెడ్డికి అనుమతి నిరాకరించడం కాదు.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే
- మోదీ గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు.. ప్రధానిగా కాదు
- గుజరాత్ సీఎం అమెరికా,కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు
- తెలంగాణ ముఖ్యమంత్రికి అనుమతి నిరాకరిస్తారా?
- రాష్ట్ర బీజేపీ నేతలు గుజరాత్‌కు,మోదీకి బానిసలుగా ఉంటారా?
- కిషన్ రెడ్డి జన్మలో సీఎం కాగలదా?
- ప్రధానికి తెలియకుండా అనుమతి నిరాకరించడం జరుగుతుందా?
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం



హైదరాబాద్

'తెలంగాణ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం.. వ్యక్తిగా రేవంత్‌రెడ్డికి అనుమతి నిరాకరించడం కాదు.. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం, తిరస్కరణ. దీనికి కారణం గుజరాత్ ఆధిపత్యం. దేశ ప్రధాని మోదీ ఇంకా గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు తప్ప భారత ప్రధాని అన్న విషయ విజ్ఞానంతో వ్యవహరించడం లేదు. ఇది తెలంగాణకు జరిగిన అవమానం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి రేవంత్ సోమవారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'సీఎం హోదాలో అభివృద్ధి కోసం చేసే పర్యటనను అడ్డుకుని తెలంగాణ పట్ల కేంద్రం స్పష్టమైన వివక్ష ప్రదర్శించింది. ఈ అంశాన్ని మా నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ఇతర నాయకులంతా పార్లమెంటులో లేవనెత్తుతారు. ఇది ఆషామాషీగా తీసుకునే విషయం కాదు' అని సీఎం మండిపడ్డారు. 'తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో వెళ్తున్నామని గతంలో నేను, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు విదేశాలకు వెళ్లేటప్పుడు పెట్టిన విధానంలోనే దరఖాస్తు పెట్టాం. రాజకీయ కోణంలో అనుమతిని తిరస్కరిస్తున్నట్టు విదేశాంగ శాఖ జవాబు ఇచ్చింది. రాజకీయ - మిగతా3లో



## జంతర్ మంతర్ ప్రొటెస్ట్

- మహిళా నిరసనకారుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత: సుప్రీంకోర్టు
- జంతర్ మంతర్ నిరసనలు
- మహిళల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విచారణ కమిటీకి సీజేఐ ఆదేశం



## భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

- రాహుల్‌పై సీఎం యోగి ఫైర్
- రాహుల్ గాంధీపై యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు
- మనుస్మృతిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన యూపీ సీఎం
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి భారత సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆరోపణ

## కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు

- ట్రంప్ సంచలన నిర్ణయం
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమలు
- కెనడా వల్లే తమకు వాణిజ్య లోటు వస్తోందన్న ట్రంప్
- అమెరికా నిర్ణయంపై ప్రతీకార చర్యలకు కెనడా సిద్ధం



## సాంకేతిక ఆధారిత ప్రొఫెషనల్ సేవలకు అంతర్జాతీయ హబ్‌గా హైదరాబాద్

- వృత్తిపరమైన సేవలతో సహా అనేక రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం వేగంగా విస్తరిస్తోంది
- ఇది అపారమైన అవకాశాలను సృష్టిస్తూనే కొత్త సవాళ్లను కూడా ముందుకు తెస్తోంది
- సంస్థ సేవలు వివిధ దేశాల్లోని పలు న్యాయ విభాగాలను కవర్ చేయనున్నాయి
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్

అంతర్జాతీయ న్యాయ నైపుణ్యాన్ని కృత్రిమ మేధ సాంకేతికతతో అనుసంధానం చేస్తూ, వివిధ దేశాలకు సంబంధించిన న్యాయ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'కవేటి ఇంటర్నేషనల్ ఏఐ ఫర్మ్' హైదరాబాద్ కార్యాలయాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ న్యాయ సేవలకు సంబంధించిన వినూత్న సంస్థ హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వృత్తిపరమైన సేవలతో సహా అనేక రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం వేగంగా విస్తరిస్తోందని, ఇది అపారమైన అవకాశాలను సృష్టిస్తూనే కొత్త సవాళ్లను కూడా ముందుకు తెస్తోందన్నారు. అందువల్ల ఏఐ వినియోగంలో బాధ్యత, - మిగతా3లో

## 24 నుంచి 36 గంటల్లో సమస్యల పరిష్కారం

- 22ఏ నిషేధిత భూములపై మంత్రి పొంగులేటి
- గత కొన్ని రోజులుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- ఆర్డర్స్ అన్నీ సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాం
- 22ఏ బాధితులకు న్యాయం చేస్తాం
- స్లాట్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తున్నాం
- నిషేధిత భూముల జాబితాలో మావి ఉన్నాయి అంటూ ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా సమస్య సృష్టించాలని చూస్తున్నాయి



హైదరాబాద్

సంచలనంగా మారిన 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై గత కొన్ని రోజులుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములు, నిషేధిత భూములు కాకున్నా ఈ జాబితాలో ఉండి, స్లాట్ బుక్ చేసుకున్న భూముల సమస్యను 24 గంటల నుంచి 36 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. ఆర్డర్స్ అన్నీ సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామని, 22ఏ బాధితులకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. స్లాట్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిషేధిత భూముల జాబితాలో మావి ఉన్నాయి అంటూ ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా సమస్య సృష్టించాలని చూస్తున్నాయని మండిపడ్డారు. కొన్ని నిజాలున్నప్పటికీ, అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ప్రతి సోమవారం జిల్లాలకు చెందిన - మిగతా3లో

## నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

- హైదరాబాద్ జలసౌధలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ
- కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ అధ్యక్షతన సమావేశం
- శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చ



మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్‌లో కీలక రాజ్యాంగబద్ధ పవిలో ఉన్న రాహుల్, ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు భారత సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని పదేపదే కించపరుస్తున్నారని ఆరోపించారు. మనుస్మృతిపై రాహుల్ ఇటీవల మహారాష్ట్రలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మనువు గురించి తెలుసుకోవాలంటే ప్రాచీన భారతీయ గ్రంథాలను చదవాలని సూచించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.



'ఇటీవల మహారాష్ట్రలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను గురించి చెబుతున్నా. మహిళలు మనుస్మృతి సంకెళ్ల నుంచి బయటపడాలని రాహుల్ పిలుపునిచ్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌కు రాజ్యాంగబద్ధమైన బాధ్యతలు ఉన్నాయి. కేవలం రాహుల్ గాంధీగా ఆయనపై దేశ ప్రజలకు పెద్దగా అంచనాలు లేవు. అయితే ప్రతిపక్ష నేత హోదాలో మాత్రం ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. మీరు భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేశారు. కానీ భారత సంప్రదాయాలు, వారసత్వాన్ని అవమానించడం మీ జన్మహక్కుగా భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. మనుస్మృతిపై వ్యాఖ్యలు చేసే ముందు ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. మనువు గురించి తెలుసుకోవాలంటే అథర్వవేదం, శతపథ బ్రాహ్మణం, మత్స్య పురాణం వంటి గ్రంథాలను చదవాలి. మనువు, భారతీయ సంప్రదాయాలపై పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదు.

**ఎమర్జెన్సీపై వ్యాఖ్యలు**

రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటాన్ని కూడా సీఎం యోగి తప్పుపట్టారు. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ, ఆ పార్టీ చరిత్రను గుర్తు చేశారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత వ్యవహరిస్తున్న తీరు అందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు యూపీని, విదేశాలకు వెళ్తే భారత్‌ను కించపరిచేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉగ్రవాదంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం ఇచ్చేలా ఉన్నాయని విమర్శించారు. అయోధ్యలో శ్రీరాముడి ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని తప్పుపట్టారు.

**జంతర్ మంతర్ ఘటనపైనా ప్రస్తావన**

ప్రధాని నరేంద్ర మోదీపై జంతర్ మంతర్ వద్ద ఓ యువతి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారమైన వివాదాన్ని కూడా సీఎం యోగి ప్రస్తావించారు. అయితే ఆ యువతి, ఆమె తల్లి తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారని తెలిపారు. 'రాజకీయ విమర్శలకు కూడా కొన్ని హద్దులు ఉండాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో దేశ యువత భవిష్యత్తును ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు? భారత వారసత్వాన్ని ఎందుకు ధ్వంసం చేయాలనుకుంటున్నారు? దేశ భవిష్యత్తును ఎందుకు ప్రమాదంలోకి నెట్టాలనుకుంటున్నారు? ప్రతిపక్ష నేతగా రాహుల్ పార్లమెంట్‌లో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని దేశం ఆశించింది. కానీ ఆ అవకాశాన్ని ఆయన వృథా చేసుకున్నారు. అమేథీ, రాయ్?బరేలీ ప్రాంతాల ప్రజలు గాంధీ కుటుంబానికి మద్దతు ఇస్తున్నాయి. అయినప్పటికీ ఆ కుటుంబ రాజకీయాల కారణంగా ఆ ప్రాంతం గుర్తింపు సంక్షోభం ఎదుర్కొంటోంది' అని యోగి ఆరోపించారు.

ఇటీవల ఛత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సాంప్రదాయ సమాజంలో మహిళలను కేవలం కూతురు, భార్య లేదా తల్లి అనే మూడు బాక్సులకే పరిమితం చేసే ధోరణి ఉందని విమర్శించారు. ఆ పాత్రల్లో తప్పు లేనప్పటికీ, మహిళల గుర్తింపు కేవలం వాటికే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. . మహిళలు తమ గుర్తింపును తామే చాటుకోవాలని, ఎవరికీ తలవంచకుండా హక్కుల కోసం గళం విప్పాలని పిలుపునిచ్చారు. పితృస్వామ్య భావజాలాన్ని ధైర్యంగా ఎదుర్కొని తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.63 లక్షల టోకరా

## 17 రాష్ట్రాల్లో సైబర్ వేట- 12 మంది అరెస్ట్

డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలను భయపెట్టి లక్షల రూపాయలు దోచుకుంటున్న అంతరాష్ట్ర సైబర్? ముఠా గుట్టును మధ్యప్రదేశ్? పోలీసులు రట్టు చేశారు. దర్యాప్తులో భాగంగా దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల్లోని 33 జిల్లాల్లో పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఆపరేషన్?లో 12 మంది సైబర్? నేరగాళ్లను అరెస్ట్ చేశారు. దేవాస్?కు చెందిన ఓ ఓ రిటైర్డ్ ఉద్యోగిని మోసం చేసి ఏకంగా రూ.63 లక్షలు దోచుకున్నారు. దీనిపై దర్యాప్తు జరిపిన పోలీసులు సైబర్ ముఠాను ఛేదించారు.



దేవాస్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సురేశ్ ఇంగ్లేకు ఈ ఏడాది మార్చిలో కొందరు వ్యక్తులు ఫోన్ చేశారు. అనంతరం వీడియో కాల్స్ చేసి తాము కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ శాఖ, ముంబయి క్రైమ్ బ్రాంచ్, సీబీఐ అధికారులమంటూ పరిచయం చేసుకున్నారు. ఓ మనీలాండరింగ్ కేసులో తన పేరు ఉందని, అరెస్టు తప్పదని బెదిరించారు. దీంతో బాధితుడు తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. కేసు నుంచి బయటపడాలంటే దర్యాప్తులో భాగంగా తన బ్యాంకు ఖాతాలు, పెట్టుబడుల వివరాలు చెప్పాలని నిందితులు ఒత్తిడి చేశారు. సుమారు ఎనిమిది రోజుల పాటు అతడిని మానసికంగా వేధిస్తూ, వివిధ బ్యాంకు ఖాతాలకు డబ్బులు బదిలీ చేయించారు. ఇలా దశలవారీగా సుమారు రూ.63 లక్షలను కొల్లగొట్టారు.

**ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**

దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన సురేశ్ ఇంగ్లే ఏప్రిల్ 3న సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన దేవాస్ పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరుసటి రోజు నుంచే ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు, లావాదేవీలను పోలీసులు సాంకేతికంగా విశ్లేషించారు. డబ్బులు ఏయే ఖాతాలకు బదిలీ అయ్యాయి? ఆ ఖాతాలను ఎవరు నిర్వహిస్తున్నారు? నగదు ఎక్కడికి చేరుతోంది? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో మోసానికి పాల్పడిన వ్యక్తులు ఒక్క రాష్ట్రానికి పరిమితం కాలేదని తేలింది.

**127 రోజుల ఆపరేషన్- 17 రాష్ట్రాల్లో వేట**

అంతర్రాష్ట్ర సైబర్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు దేవాస్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 127 రోజుల పాటు 70 మంది పోలీసులతో 19 ప్రత్యేక బృందాలు నిరంతరం పనిచేశాయి. సాంకేతిక ఆధారాలను అనుసరిస్తూ నిందితుల కదలికలను గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో పోలీసు బృందాలు సుమారు 58,315 కిలోమీటర్లు ప్రయాణించాయి. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, దిల్లీ, బిహార్‌తో పాటు మొత్తం 17 రాష్ట్రాల్లోని 33 జిల్లాల్లో దాడులు నిర్వహించారు. చివరకు 12 మంది సైబర్ నేరగాళ్లను అదుపులోకి తీసుకున్నారు.

**రూ.54.84 లక్షల నగదు స్వాధీనం**

ఈ కేసులో నిందితుల నుంచి పోలీసులు రూ.54.84 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన 12 మందిలో 11 మందిని కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు. బంగాల్?కు చెందిన కమల్‌కాంతిని మాత్రం పోలీసులు తమ అదుపులోకి తీసుకుని మరింత విచారిస్తున్నారు. ఈ ముఠా కార్యకలాపాల వెనుక మరికొందరు ఉన్నారా? దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి మోసాలకు పాల్పడ్డారా? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బ్యాంకు ఖాతాలు, మొబైల్ నంబర్లు, నగదు లావాదేవీల ఆధారంగా నెట్‌వర్క్‌లోని ఇతర వ్యక్తులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

**డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరిస్తే నమ్మొద్దు**

కేసు వివరాలను దేవాస్ ఎస్పీ పునీత్ గెహ్లోత్ మీడియాకు వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ అంటూ పోలీసులు లేదా దర్యాప్తు సంస్థలు ఎవరినీ వీడియో కాల్‌లో నిర్బంధించవని ఆయన స్పష్టం చేశారు. అధికారుల పేరుతో ఫోన్ లేదా వీడియో కాల్ చేసి కేసులో ఇరికిస్తామని, అరెస్టు చేస్తామని బెదిరిస్తూ డబ్బులు అడిగితే అది సైబర్ మోసంగా భావించాలని సూచించారు. తెలియని వ్యక్తులు పోలీసు, సీబీఐ, క్రైమ్ బ్రాంచ్, టెలికమ్యూనికేషన్ శాఖ వంటి సంస్థల పేర్లు చెప్పినా వెంటనే నమ్మొద్దని పోలీసులు హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ భయపడి డబ్బులు బదిలీ చేయకూడదని తెలిపారు. అనుమానం వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సైబర్ మోసానికి గురైతే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు.

# పండుగ వేళ చక్కెర ధరల మంట- కృత్రిమ కొరత సృష్టించడమే కారణమా?

చక్కెర ధరలు ఆకాశాన్నంటడంతో ఈ ఏడాది పండుగ సీజన్ చేదు అనుభవాన్ని మిగుల్చుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2వారాల వ్యవధిలోనే కిలో చక్కెర ధర రూ.20 వరకు పెరిగింది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో కిలో చక్కెర ధర రూ.65నుంచి రూ.70కు చేరింది. ఈ పరిణామాల నేపథ్యంలో చక్కెర ధరలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. దేశీయంగా తగినంత మేర చక్కెర నిల్వలు ఉన్నప్పటికీ, పరిశ్రమ వర్గాలే కృత్రిమ కొరత సృష్టించి, ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయని ప్రభుత్వవర్గాలు అంటున్నాయి. పండుగల సీజన్ ఆరంభంలో చక్కెర ధరలు అమాంతం పెరగటంతో అటు ప్రజలు ఇటు చిన్నవ్యాపారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పండుగల సీజన్ మిఠాయిలు తప్పనిసరి కావటంతో చక్కెరకు డిమాండ్ పెరిగి వాటి ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం పలుచర్యలు చేపట్టినప్పటికీ, ఇప్పటికిప్పుడు చక్కెరధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపారవర్గాలు అంటున్నాయి. చక్కెర ధరలు పెరగటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆహార పదార్థాల ధరలు నిరంతరంగా పెరుగుతుండటం కుటుంబ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు వినియోగదారులు అంటున్నారు.



**చిన్న వ్యాపారులపై పెరుగుతున్న భారం**

పండుగల సీజన్‌లోనే చక్కెర ధరలు పెరగటంపై చిన్న వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్నా పాత ధరలకే విక్రయించడం వల్ల తాము నష్టపోతున్నామని వ్యాపారులు అంటున్నారు. ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెరను మళ్లించడం వల్లే ధరలు పెరుగుతున్నాయనే వాదనలను ప్రభుత్వం తిరస్కరించింది. దేశీయ అవసరాలను తీర్చేందుకు తగినంత నిల్వలు ఉన్నప్పటికీ, పరిశ్రమవర్గాలే కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెరుగుదలకు కారణమవుతున్నాయని ప్రభుత్వం ఆరోపించింది.

**తగ్గిన చక్కెర ఉత్పత్తి**

2025-26మార్కెటింగ్ సంవత్సరానికి చక్కెర ఉత్పత్తి 306లక్షల టన్నులకు పడిపోయిందని ప్రభుత్వం తెలిపింది. చెరుకు పంటకు చీడపీడలు, విపరీతమైన వర్షాలతో నీరు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల ఉత్పత్తి, మునుపటి అంచనా 343లక్షల టన్నుల నుంచి తగ్గింది. చక్కెర మార్కెటింగ్ సంవత్సరం అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుంది. దేశీయ డిమాండ్ దాదాపు 290లక్షల టన్నులు ఉందన్నారు. ఉత్పత్తి పడిపోయినప్పటికీ దేశీయ అవసరాలకు మించి చక్కెర ఉత్పత్తి జరుగుతోందని వ్యాపార రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, పండుగ డిమాండ్ కారణంగా ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

**10 లక్షల టన్నుల చక్కెర దిగుమతులు**

అక్టోబర్ 31నాటికి 10 లక్షల టన్నుల చక్కెర దిగుమతులను అనుమతించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఓపెన్ మార్కెట్‌లో మరింత చక్కెర అందుబాటులో ఉండేలా సాఫ్ట్ డ్రింక్, ఐస్‌క్రీమ్ తయారీదారుల వంటి డీలర్లు, బల్క్ కన్స్యూమర్లకు స్టాక్-హోల్డింగ్ పరిమితులను కూడా కఠినతరం చేయనున్నట్లు తెలిపింది. సాధారణంగా ఏడాదిలో అత్యంత తీయగా గడిచే ఈ పండుగ సమయం ప్రస్తుతానికి వినియోగదారులకు ఒక చేదు అనుభవంతో మొదలవుతోంది. సాధారణంగా భారత్‌లో ఏటా 28 నుంచి 29 మిలియన్ టన్నుల చక్కెర వినియోగం ఉంటుంది. ప్రస్తుతానికి అక్టోబరులో కొత్త చెరకు క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు దేశంలో సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. పండగల సీజన్‌లో ఇబ్బంది లేకుండా, సరఫరాను మరింత పెంచేందుకు రాష్ట్రాలు, చక్కెర మిల్లులు అక్టోబర్ 15 నుంచే క్రషింగ్ (చెరకు నుంచి చక్కెర, బెల్లం తయారు చేయడం) ప్రారంభించాలని కేంద్రం సూచించింది. దీని వల్ల అక్టోబరులో సాధారణంగా ఉత్పత్తి అయ్యే 3-4 లక్షల టన్నులతో పోలిస్తే 10 లక్షల టన్నులకుపైగా చక్కెర ఉత్పత్తి కావొచ్చని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీంతో పండగల సమయంలో మార్కెట్లో సరఫరా పెరిగి, ధరలపై ఒత్తిడి కూడా తగ్గే అవకాశం ఉందని భావిస్తోంది.

## జంతర్ మంతర్ ప్రొటెస్ట్




జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఉన్నత స్థాయి కమిటీకి సోమవారం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నీట్? పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో మహిళా నిరసనకారులపై జరిగిన లైంగిక వేధింపుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సదరు కమిటీని కోరినట్లు భారత ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది శోభా గుప్త తన వాదనలు వినిపించారు. "నీట్? పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కొంత మంది బాలికలు తాము లైంగిక వేధింపులకు గురయ్యామని చెబుతున్నారు. సోషల్ మీడియాలో కూడా ఇలాంటి వార్తలు వస్తున్నాయి. అందుకే ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించాలని నేను ధర్మాసనాన్ని కోరుతున్నాను" అని సీనియర్ న్యాయవాది శోభా గుప్తా పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు, ఇప్పటికే దాఖలైన ఓ రిట్ పిటిషన్?లో ఈ విషయాలు అన్నీ ఉన్నాయని తెలిపింది. వెంటనే స్పందించిన సీనియర్ న్యాయవాది శోభా గుప్తా, మహిళలపై జరిగిన లైంగిక వేధింపులను ప్రత్యేకంగా చూడాలని కోరారు. ఇందుకోసం ఒక జిల్లా జడ్జిని లేదా ప్రత్యేక అధికారిని నియమిస్తే, బాధితులు నేరుగా ఫిర్యాదులు చేయడానికి వీలవుతుందని అన్నారు. ఆమె వాదనలు విన్న సీజేఐ, తాము ఇచ్చిన ఉత్తర్వుల్లో ఈ విషయాన్ని స్పష్టంగా రాశామని చెప్పారు. లైంగిక వేధింపుల గురించి మహిళా నిరసనకారులు ఇచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తాము ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఆదేశించామన్నారు. అలాగే ఒక మధ్యంతర నివేదిక కూడా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, బాధితుల ఫిర్యాదులు కమిటీ వరకు చేరడంలో ఇబ్బందులు లేదా ఆటంకాలు ఏర్పడవచ్చని శోభా గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఒక ప్రత్యేక ఈ-మెయిల్? ఐడీ ఇచ్చి, ఒక అధికారిని కేటాయించి, దీనికి బాగా ప్రాచుర్యం కల్పించాలని ఆమె కోరారు. ఆమె వాదనలు విన్న చీఫ్? జస్టిస్? సూర్యకాంత్? 'మీ ఆందోళన సరైనదే'నని అన్నారు. నోడల్ అధికారిని నియమించే అధికారాన్ని కమిటీ ఛైర్మన్?కు ఇచ్చామని అన్నారు. ఆ నియామకం పూర్తి కాగానే, ఫిర్యాదులు ఎలా చేయాలో అధికారికంగా తెలియజేస్తామన్నారు. అప్పుడు బాధితులు ఎవరైనా సరే నేరుగా ఆ నోడల్ అధికారికి తమ ఫిర్యాదులు అందజేయవచ్చని స్పష్టం చేశారు. గత నెలలో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. అందులో భాగంగా సంసద్ ఛలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘర్షణలో విద్యార్థులతో పాటు పలువురు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు ఆగస్టు 20న సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యులతో ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? ఆర్?. సుభాష్ రెడ్డిని ఈ కమిటీకి ఛైర్మన్?గా నియమించింది. ఈ కమిటీలో పంజాబ్?, హరియాణా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? రవిశంకర్? ఝా, దిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? శాలిందర్ కౌర్?, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్? మాజీ డైరెక్టర్? రిషి కుమార్ శుక్లా, మేఘాలయ రిటైర్డ్? డైరెక్టర్? జనరల్ ఆఫ్ పోలీస్? డాక్టర్? ఎల్?.ఆర్?.బిష్ణోయ్?లు సభ్యులుగా ఉన్నారు.

## కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు..



అమెరికా, కెనడా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. కెనడా నుంచి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులు, వాహన విడిభాగాలు, ఉక్కుపై ఏకంగా 50 శాతం మేర సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. తమ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై కెనడా అధిక సుంకాలను విధిస్తోందని, దీనివల్ల అమెరికా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ట్రంప్ ఆరోపించారు. కెనడా వైఖరి కారణంగానే తమకు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. ఇకపై కెనడాను ప్రత్యేక దేశంగా పరిగణించబోమని, వాణిజ్య వ్యవహారాల్లో ఆ దేశంతో కలిసి ముందుకు సాగడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. కెనడా వాణిజ్యంలో 95 శాతం వాటా అమెరికాతోనే ముడిపడి ఉందని, తమతోనే ఆ దేశానికి అత్యధిక అవసరం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికాలో తయారైన వస్తువులకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన వాణిజ్య చర్చలు విఫలమవ్వడంతోనే ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ నిర్ణయంపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. అమెరికాపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సుంకాలు సెప్టెంబర్ 8 నుంచే అమల్లోకి వస్తాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికే కెనడాకు చెందిన 20 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించిన నేపథ్యంలో, తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య వాణిజ్య పోరు మరింత ముదిరే అవకాశం ఉంది.

## పుతిన్‌తో జైశంకర్ భేటీ..

## ప్రధాని మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత

భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ సోమవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపిన 'వ్యక్తిగత సందేశాన్ని' ఆయన పుతిన్‌కు అందజేశారు. అయితే ఆ 'పర్సనల్ మెసేజ్'లో ఏముందన్నది ఆయన వెల్లడించలేదు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు లోతుగా చర్చించారు. భారత్-రష్యా మధ్య వాణిజ్యం, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక సహకారంపై జరిగిన 27వ అంతర్-ప్రభుత్వ కమిషన్ సమావేశం వివరాలను జైశంకర్, ఈ సందర్భంగా పుతిన్‌కు వివరించారు. రష్యా ఉప ప్రధాని డెనిస్ మాంటురోవ్‌తో కలిసి జైశంకర్ ఈ సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, భారత్-రష్యా మధ్య చిరకాలంగా అత్యంత దృఢమైన సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రశంసించారు.

# తెలంగాణకు అవమానం

-మొదటిపేజీ తరువాయి

కారణం ఏమిటని మోదీని ప్రశ్నిస్తున్నా. మీరు (మోదీ) ఎన్నో దేశాల పర్యటనకు వెళ్లారు. మీ సొంత రాష్ట్రం గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఆగస్టు 17 నుంచి 24 వరకు 8 రోజుల పాటు అమెరికా, కెనడాలో పర్యటించి వైబ్రెంట్ గుజరాత్ అనే పాలసీని ప్రమోట్ చేయడానికి, రోడ్ షోలు చేసి, పెట్టుబడులు పెట్టాలని కోరడానికి అనుమతిచ్చారు. అదే తెలంగాణ రైజింగ్--2047 పాలసీలో భాగంగా విద్య, క్రీడలు, పెట్టుబడుల కోసం సీఎంగా అమెరికా పర్యటనకు వెళ్తానంటే నిరాకరిస్తారు. ఇంగ్లండ్, అమెరికా రెండింటికీ ఒకే విధానం, ఒకే అంశాలతో విదేశీ పర్యటన తలపెట్టాను. నిజంగా నా విదేశీ పర్యటనలో విషయం లేదనకుంటే ఇంగ్లండ్‌కు అనుమతి ఎందుకు ఇచ్చారు? అమెరికా పర్యటనకు ఎందుకు తిరస్కరించారు?' అని రేవంత్ కేంద్రంపై మండిపడ్డారు.




### మోదీకి బానిసలుగా ఉంటారా?

'అమెరికా పర్యటనకు అనుమతి తిరస్కరిస్తూ కేంద్రం రాజకీయ కారణాలను అపాదించడాన్ని తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించాలి. గుజరాత్‌ను సమర్థించి మోదీ, గుజరాత్ చేతుల్లో కట్టుబానిసలుగా బతకదలుచుకున్నారా? తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటదలుచుకున్నారా? అని బీజేపీ తెలంగాణ ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నా. తెలంగాణకు పెట్టుబడులు వస్తే గుజరాత్‌కు పోవేమో, గుజరాత్ అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందనే కుట్రతో నా పర్యటనను అడ్డుకున్నారు. దీనిపై నేను స్పందించి విదేశీ వేదికపై నుంచి మాట్లాడి ఉంటే.. చూసినవా, దేశ ద్రోహి, విదేశాల్లో భారత దేశ గౌరవానికి భంగం కలిగించిండు అని విమర్శిస్తారనే ఇక్కడికి వచ్చాక ఖండిస్తున్నం. కేంద్రం తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని సీఎం అన్నారు.

### లక్ష్యాన్ని ఆపలేరు..

'ఇంగ్లండ్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి వెళ్లే వారు ఒక బృందాన్ని హైదరాబాద్‌కు పంపించి ఇక్కడ తమ క్యాంపస్ ప్రారంభించడానికి పరిస్థితులను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి వెళ్తే ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో స్వల్పకాలిక కోర్సులు, భారత్ ఫ్యూచర్ సిటీలో ఆక్స్‌ఫర్డ్ క్యాంపస్ ఏర్పాటును పరిశీలిస్తామన్నారు. యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబద్‌లో తమ క్యాంపస్ ఏర్పాటుకు అంగీకరించారు. లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో మాట్లాడితే షార్ట్ టర్మ్ కోర్సులను ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ప్రారంభిస్తామన్నారు. అమెరికాలో సైతం బోస్టన్‌లోని హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్, ఎంఐటీ క్యాంపస్, నార్త్ ఈస్టర్న్ క్యాంపస్, వర్జీనియా టెక్ యూనివర్సిటీ వెళ్లాల్సి ఉండే. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా ఐవీ లీగ్‌లోని టాప్ --10 వర్సిటీలను తెలంగాణకు తీసుకురావాలన్నది నా లక్ష్యం. మీరు నా పర్యటనను అడ్డుకున్నారు.. కానీ నా లక్ష్యాన్ని ఆపలేరు. అందుకే అధికారులను అమెరికాకు పంపించా. ఆక్స్‌ఫర్డ్‌తో అధికారులు ఒప్పందం చేసుకోబోతున్నరు. ఇతర వర్సిటీల ముందు మన ప్రతిపాదనలు ముందుపెట్టబోతున్నారు' అని సీఎం పేర్కొన్నారు.

### ప్రధానికి తెలియకుండా జరగలేదు...

'మేం దరఖాస్తులో వివరాలు ఇవ్వలేదని బీజేపీ నేతలు తప్పుదోవ పట్టించారు. ఏ అధికారిక పర్యటనను అయినా భారత రాయబార కార్యాలయ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తారు. విమానాశ్రయంలో మేము దిగే నాటి నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు భారత రాయబార కార్యాలయం పర్యవేక్షిస్తుంది. ఇది చాటుమాటుగా పర్యటన కాదు. గతంలో విదేశాంగ కార్యదర్శిగా పనిచేసిన విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు ఈ విషయాలన్నీ తెలుసు. తెలంగాణ సీఎం పర్యటనకు అనుమతిని సమీక్షించకుండా, ప్రధాని దృష్టిలో లేకుండా తిరస్కరించడం జరుగుతుందా? తెలంగాణలో పెట్టుబడులు పెట్టేవారిని శిక్షిస్తామని ప్రపంచానికి సందేశం ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఆర్ఆర్ఆర్, మెట్రో రైలు ఇతర విషయాల్లో తెలంగాణకు సహకరించడం లేదు' అని రేవంత్ మండిపడ్డారు. అనుమతి నిరాకరణపై విలేకరుల సమావేశంలో వివరణ ఇచ్చిన విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి బీజేపీలో చేరాలని ఎద్దేవాచేశారు.

### మోదీ అన్ని దేశాలు తిరగొచ్చు..

'న్యూయార్క్ మేయర్ మమ్దానీ అసాంఘిక శక్తి కాదు. మేయర్, అమెరికా ఉపాధ్యక్షుడి అపాయింట్‌మెంట్ అధికారికంగా ఖరారు కాకుంటే ఏ కార్యక్రమం జరగదు. మమ్దానీ ఏమైనా మన గల్లీలో ఉన్న కౌన్సిలరా? పోతాపోతా ఇంట్లోకి వెళ్లికూర్చుని మాట్లాడడానికి? కేటీఆర్ అమెరికా, హరీశ్ లండన్ వెళ్లడానికి అనుమతి ఇచ్చారు. నాకు అమెరికా నుంచి ఆహ్వానం ఉంది. హార్వర్డ్‌లో విద్యార్థిగా చదివా. గతంలో మోదీపై తీవ్రమైన ఆరోపణలున్నాయని అమెరికాకు రానీయలేదు. మోదీ ప్రపంచంలోని అన్ని దేశాలు ప్రయాణం చేయొచ్చు.. ఆయన చంద్రమండలం కూడా ప్రయాణం చేసేటట్టు ఉండు' అని సీఎం పేర్కొన్నారు.

### కిషన్‌రెడ్డి జన్మలో సీఎం కాగలడా?

'కిషన్‌రెడ్డి ఎప్పుడు సీఎం అయ్యారు? ఆయన జన్మలో సీఎం కాగలరా? దేశంలో పీఎం, సీఎం, డీఎంలకు ఇతరులతో వేరే హోదా కలిగి ఉంటారు. కిషన్‌రెడ్డి ఏ హోదాలో అనుమతి కోరితే ఆయనకు అనుమతి నిరాకరించారో నాకు తెలియదు. సీఎంగా నేను విద్య, క్రీడలు, పెట్టుబడుల కోసం వెళ్తే మార్గమధ్యంలో తిరిగి రమ్మని చెప్పడంలో మతలబు ఏమిటి? ప్రొఫెసర్లు మాయా టుడోర్, దేవ్‌జీ యూకేలో ఉన్నారు. అనుమతి ఇచ్చారుగా? ఇందిరా హయాంలో 1975--76 మధ్య ఎమర్జెన్సీ కాలంలో, ఆ తర్వాత 2014లో మోదీ పీఎం అయ్యాక దేశంలో ప్రజాస్వామ్యం క్షీణించిందని మాయా ఓ జర్నల్‌కు వ్యాసం రాశారు. 56 ఇంచీల ఛాతీ అని చెప్పుకునే మీరు ఇతర దేశాలతో మంచి సంబంధాలు కలిగి ఉంటే ఈ అభిప్రాయాన్ని ఎందుకు మార్చలేరు? మోదీ ప్రధాని అయ్యాక పాకిస్తాన్‌కు ఎవరిని అడిగి వెళ్లారు? మీరు పాక్ వెళ్లి వారి ప్రధానిని అలింగనం చేసుకుని బిర్యానీ తినవచ్చు. అధికార పర్యటనకు సీఎం వెళ్లలేడు? అందుకే ఆమె ప్రజాస్వామ్యం క్షీణిస్తుందని రాశారు. నేనూ ఏకీభవిస్తున్నా. ఇది నియంతృత్వ నిర్ణయం' అని సీఎం రేవంత్ అన్నారు.

## 'సాంకేతిక ఆధారిత ప్రొఫెషనల్ సేవలకు అంతర్జాతీయ హబ్‌గా హైదరాబాద్'

-మొదటిపేజీ తరువాయి



నైతిక విలువలు, పారదర్శకత అత్యంత కీలకమని పేర్కొన్నారు. బలమైన ఐటీ, సాంకేతిక వ్యవస్థ, అత్యున్నత నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ దేశాలతో మెరుగైన అనుసంధానం హైదరాబాద్‌కు ప్రత్యేక బలాలని మంత్రి చెప్పారు. ఈ అనుకూలతలతో ఏఐ ఆధారిత ప్రొఫెషనల్, న్యాయ సేవలకు హైదరాబాద్ ఒక ప్రధాన అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగే సామర్థ్యం కలిగి ఉందని పేర్కొన్నారు. తెలంగాణను అంతర్జాతీయ నైపుణ్యంతో అనుసంధానించే ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రపంచస్థాయిలో మరింత గుర్తింపు తీసుకొస్తాయని అన్నారు. న్యూయార్క్‌లోని కవేటి లా ఫర్మ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ అటార్నీ డాక్టర్ శ్రీనివాస్ రావు కవేటి, కవేటి ఇంటర్నేషనల్ ఏఐ ఫర్మ్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడాన్ని మంత్రి అభినందించారు. తెలంగాణకు చెందిన డాక్టర్ కవేటికి భారత్‌తో పాటు అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, కెనడా, యూఏఈ దేశాలకు సంబంధించిన అంతర్జాతీయ న్యాయ వ్యవహారాల్లో 35 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని 'ఇంటర్నేషనల్ లీగల్ యాక్సెస్ హబ్'గా తీర్చిదిద్దాలని సంస్థ ప్రతిపాదించింది. భారత్‌లోని వ్యక్తులు, వ్యాపార సంస్థలు, ప్రవాస భారతీయులు, పెట్టుబడిదారులు వివిధ దేశాల్లో న్యాయ సేవలు అందిస్తున్న న్యాయవాదులు, న్యాయ నిపుణులతో అనుసంధానం కావడానికి ఈ కేంద్రం వేదికగా పనిచేయనుంది. అంతర్జాతీయ న్యాయ నిపుణులు హైదరాబాద్‌కు వచ్చిన సందర్భాల్లో ప్రత్యక్ష సంప్రదింపులు, న్యాయ వ్యూహాలకు సంబంధించిన సమావేశాలు నిర్వహించే అవకాశాన్ని కూడా కల్పించనున్నారు. సంస్థ సేవలు వివిధ దేశాల్లోని పలు న్యాయ విభాగాలను కవర్ చేయనున్నాయి. అమెరికాలో ఇమ్మిగ్రేషన్, కుటుంబ చట్టాలు, సివిల్ లిటిగేషన్, అంతర్జాతీయ విడాకులు, కార్పొరేట్, క్రిమినల్ లా అంశాలు; యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇమ్మిగ్రేషన్, కుటుంబ చట్టాలు, సివిల్ లిటిగేషన్; యూఏఈలో కార్మిక పరిహారం, ఉద్యోగ సంబంధిత సమస్యలు, ఒప్పంద వివాదాలకు సంబంధించిన సేవలను అందించనున్నట్లు సంస్థ తెలిపింది. భారత్‌లో కంపెనీ, ట్రేడ్‌మార్క్ చట్టాలు, సివిల్, క్రిమినల్, కార్మిక చట్టాలు, రిట్ పిటిషన్లు, రుణాల రికవరీ, వినియోగదారుల చట్టాలు, స్పెషల్ లీవ్ పిటిషన్లు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలకు సంబంధించిన సేవలను అందించనుంది. హైదరాబాద్ కేంద్రం కార్యకలాపాల్లో న్యాయ సేవల్లో కృత్రిమ మేధను బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రధాన అంశంగా ఉండనుంది. ముఖ్యంగా సంక్లిష్టమైన అంతర్జాతీయ న్యాయ వ్యవహారాల్లో లీగల్ రీసెర్చ్, సమాచార సేకరణ, డాక్యుమెంట్ల విశ్లేషణ, డిస్కవరీ, కేసులకు సంబంధించిన ప్రాథమిక మ్యాపింగ్ తదితర అంశాల్లో ఏఐ సహకారాన్ని వినియోగించాలని ప్రతిపాదించారు. అయితే ఏఐ న్యాయవాదులకు ప్రత్యామ్నాయం కాదని, వారికి సహకరించే సాధనంగా మాత్రమే ఉంటుందని సంస్థ స్పష్టం చేసింది. న్యాయ సలహాలు, ప్రాతినిధ్యం వంటి సేవలను ఆయా దేశాల్లో అమలులో ఉన్న చట్టాలు, వృత్తిపరమైన నైతిక ప్రమాణాలకు అనుగుణంగా అర్హత కలిగిన న్యాయ నిపుణులు మాత్రమే అందిస్తారని పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞానం అంతిమంగా ప్రజలకు ఎదురయ్యే అడ్డంకులను తగ్గించడానికి, సేవల్లో సామర్థ్యాన్ని పెంచడానికి, ప్రత్యేక నైపుణ్యంతో కూడిన సేవలను మరింత విస్తృత వర్గాలకు చేరువ చేయడానికి ఉపయోగపడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచస్థాయి ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లతో అనుసంధానించే ఇటువంటి సంస్థలు తెలంగాణను ఆవిష్కరణలు, విజ్ఞాన ఆధారిత సేవలకు అంతర్జాతీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడంలో దోహదపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

ఉమ్మడి జలశయాల్లోని నీటి విడుదలపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ ఎలాంటి నిర్ణయానికి రాలేదు. ఎల్?నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటికి మాత్రమే పరిమితం కావాలని నిర్ణయించారు. ఏడాది వరకు రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలపై వచ్చే నెల నాలుగో తేదీన మరోమారు భేటీ అయి చర్చించనున్నారు. వాటాలు, నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తిపై రెండు రాష్ట్రాలు సమావేశంలో భిన్న వాదనలు వినిపించాయి. సమగ్ర ప్రతిపాదనలతో రావాలని రెండు రాష్ట్రాలకు బోర్డు సభ్య కార్యదర్శి సూచించారు.




### సాగుకు నీరిచ్చే పరిస్థితి లేదు

హైదరాబాద్ జలసౌధ వేదికగా జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం సుదీర్ఘంగా వాడివేడిగా సాగింది. కేఆర్ఎంబీ సభ్యకార్యదర్శి సతీష్ కాంబోజు నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి పాల్గొన్నారు. ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జున్ సాగర్?లో అందుబాటులో ఉన్న నీరు రెండు రాష్ట్రాల అవసరాలపై భేటీలో చర్చించారు. ఎల్?నినో ప్రభావం ఉన్నందున సాగుకు నీరిచ్చే పరిస్థితి లేదని, తాగునీటి అవసరాల కోసం ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని నిర్ణయించారు.

### 50 టీఎంసీలు ఇవ్వాలి

గతంలో కొనసాగిన ఒప్పందం ప్రకారం 66, 34 నిష్పత్తిలో నీరివ్వాలని ఏపీ కోరింది. తాగునీటి అవసరాలు అయినందున వాటాలతో సంబంధం లేకుండా చెరిసగం నీరివ్వాలని తెలంగాణ ప్రతిపాదించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బోర్డుకు సమర్పించిన నీటి అవసరాల ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. తాగునీటి కోసం అక్టోబర్ నెలాఖరు వరకు తమకు 47 టీఎంసీల నీరు ఇవ్వాలని ఏపీ కోరింది. 2027 ఆగస్టు వరకు తమకు తాగునీటి అవసరాల కోసం 50 టీఎంసీలు ఇవ్వాలని తెలంగాణ కోరింది.

### దిగువకు నీరు వదులుతోంది

తెలంగాణలోని కృష్ణా బేసిన్ ఉన్న హైదరాబాద్ సహా జిల్లాల్లోని రెండు కోట్ల మంది తాగునీటి కోసం వచ్చే ఆగస్టు వరకు 50 టీఎంసీలు అడిగితే అంతకంటె చాలా తక్కువ మంది ఉన్న ప్రాంతానికి అక్టోబర్ వరకే 47 టీఎంసీలు ఎలా అడుగుతారని తెలంగాణ ఈఎన్సీ అభ్యంతరం వ్యకం చేశారు. ఆ నీరంతా ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. మార్గమధ్యలో తమకు చాలా జలశయాలు, చెరువులు ఉన్నాయని, వాటిని నింపుకోవాల్సిన అవసరం ఉందని ఏపీ ఈఎన్సీ తెలిపారు. అటు తెలంగాణ శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువకు నీరు వదులుతోందని ఏపీ అభ్యంతరం తెలిపింది.

### రెండు రాష్ట్రాల భిన్నమైన వాదనలు

నాగార్జున్ సాగర్?పై ఆధారపడి తాగునీటి అవసరాలు ఉన్నాయని శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా సాగర్ లోకి నీరు వెళ్తోందని తెలంగాణ ఈఎన్సీ తెలిపారు. అయనా ఏపీ కూడా విద్యుత్ ఉత్పత్తి చేసి మరో బేసిన్ కు తరలిస్తోందని అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఇప్పటికే ఎక్కువ నీటిని తీసుకెళ్తున్నారని, 19 టీఎంసీలకు మించి తీసుకెళ్లడానికి వీల్లేదని తెలంగాణ ఈఎన్సీ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి తాము ప్రతిపాదించిన 22 టీఎంసీలు ఇస్తే సరిపోతుందని ఏపీ ఈఎన్సీ అన్నారు. బోర్డు సమావేశం ఏర్పాటు చేసి అందులో ఓ దశలో ఏపీ ప్రతిపాదించింది. రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించిన నేపథ్యంలో వచ్చే నెల నాలుగో తేదీన మరోమారు త్రిసభ్య కమిటీ సమావేశమై తాగునీటి అవసరాలపై చర్చించాలని నిర్ణయించారు.

"నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో నీటి వాటాలపై చర్చ జరిగింది. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా త్రాగునీటి కోసం మాత్రమే నీటిని వాడుకోవాలని త్రిసభ్య కమిటీలో నిర్ణయించారు. తాగునీటి కోసం 50:50 నిష్పత్తిలో వాడుకోవాలని చెప్పాం. ఏపీ పోతిరెడ్డిపాటు నుంచి ఎక్కువ నీరు వాడుకొందని ఫిర్యాదు చేశాం. సెప్టెంబర్ 4వ తేదీన తాగునీటి అవసరాలపై మాత్రమే చర్చ ఉంటుంది. భవిష్యత్‌లో ప్రవాహాలు వస్తే తదుపరి ఆలోచిస్తాం" – రమేశ్ బాబు, తెలంగాణ ఈఎన్‌సీ

### కేఆర్ఎంబీ సూచన

ఎల్‌నినో ప్రభావం ఉన్నందున ఏడాదికి సరిపడా తాగునీటి అవసరాల సమగ్ర వివరాలతో తదుపరి సమావేశానికి రావాలని రెండు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సూచించారు. బోర్డుకు రాష్ట్రాలు ఇవ్వాల్సిన నిధుల అంశం కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

## 24 నుంచి 36 గంటల్లో సమస్యల పరిష్కారం..




-మొదటిపేజీ తరువాయి

ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షలో నిజాలను అడిగి తెలుసుకుంటున్నాం. జెన్యూన్‌గా 22ఏలో మా భూములు ఉన్నాయి. ప్రభుత్వ వేలంలో కొనుక్కున్నాం. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ కొందరికి సమస్య ఉంది. కొన్ని భూముల జాబితా క్లియర్ కాగా, మరికొన్ని భూముల ఆర్డర్స్ ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేస్తాం. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన అధికారులు, స్టాంప్స్ రిజిస్ట్రేషన్లు, సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ చేసుకుని అజఖీఇ ప్రాంతంలో రైతులు, భూములున్న ఇతర ఆసాములకు సమస్యలపై అవగాహన కల్పిస్తున్నాం. భూముల సమస్యల పరిష్కారానికి త్వరలోనే జీవో కాపీలు ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేస్తాం. స్లాట్స్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మందివి రిజిస్ట్రేషన్స్ పూర్తవుతాయి. గతంలో 22ఏ కింద గతంలో రిలాక్సేషన్ ఇచ్చిన భూములు మళ్లీ ఆ జాబితాలో వచ్చినా పరిష్కరిస్తాం. కొన్నిచోట్ల దేవాదాయ శాఖ భూములు, భూదాన్ భూములకు స్లాట్స్ బుక్ చేసుకున్నారు. అలాంటి భూములకు రిజిస్ట్రేషన్ చేయడం లేదు. గతంలో స్లాట్స్ బుక్ చేసుకుని పలు కారణాలతో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి ఆ ఛార్జీలను తిరిగి చెల్లిస్తాం. టోల్ ఫ్రీ నెంబర్ 17న ప్రకటించాం. ఆగస్టు 18నుంచి కాల్స్ తీసుకున్నాం. టోల్ ఫ్రీ నెంబర్లను 20కి పెంచాం. మొదటిరోజు 116 కాల్స్ వచ్చాయి. 19న 168, 20న 200 కాల్స్, 21వ తేదీన 360 కాల్స్, 22న 309 కాల్స్ వచ్చాయి. దాదాపు 1162 కాల్స్ లో అగ్రికల్చర్ ల్యాండ్ కు సంబంధించి 614, నాన్ అగ్రికల్చర్ భూముల కోసం 547 కాల్స్ వచ్చాయి. ఈ కాల్స్ లో ఓవర్ లాప్ కాల్స్, రిపీటెడ్ తీసివేస్తే 980 కాల్స్ రాగా.. అగ్రికల్చర్ భూమలకు 547, నాన్ అగ్రికల్చర్ కు సంబంధించి 433 కాల్స్ వచ్చాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 258 కాల్స్, మేడ్చల్ 149, సంగారెడ్డిలో 82, కామారెడ్డిలో 44, భువనగిరిలో 40 కాల్స్ సహా ఇతర జిల్లాల నుంచి కూడా టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చాయి. వీటిలో ప్రభుత్వ భూములు కాకుండా, జెన్యూన్ భూముల రిజిస్ట్రేషన్ ను 24 గంటల నుంచి 36 గంటల్లో పరిష్కరిస్తాం. భవిష్యత్తులోనూ ఫాస్ట్‌ట్రాక్‌లో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్య పరిష్కరిస్తాం. సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన భూముల జాబితా ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ సమస్య లేకుండా చేస్తామని' మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కొందరు ప్రస్తుత పరిస్థితిని అడ్డం పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసుందుకు దొంగ జీవోలు విడుల చేస్తున్నారని మంత్రి పొంగులేటి తెలిపారు. 22-04-2026 తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ సంతకం చేశారని, మాకు ఎందుకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని దొంగ జీవో, డాక్యుమెంట్స్ క్రియేట్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పలు జిల్లాల్లో ఇలాంటి ఫేక్ డాక్యుమెంట్స్, ఫేక్ లెటర్లు, ఫేక్ జీవో పేపర్లు వైరల్ చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫేక్ జీవోలు, డాక్యుమెంట్లు తయారుచేసినట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## సంపాదకీయం


# భయపెడుతున్న విద్యా సంక్షోభం

భారత్‌లో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో యువత డిగ్రీ పట్టాలతో కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. అయితే ఆ చేతికి అందుతున్న సర్టిఫికెట్‌లు మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు లభించడం లేదని తేలింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యూహాత్మక, టెక్నికల్ సలహాలను అందించే అత్యున్నత థింక్ ట్యాంక్ నీతి ఆయోగ్ విడుదల చేసిన తాజా నివేదిక దేశంలోని విద్యారంగంలో ఉన్న ఒక భయానక సత్యాన్ని, విద్యా సంక్షోభాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది. నీతి ఆయోగ్ ప్రచురించిన రీఇమేజింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్ ఏ2047 అనే పత్రం భారత్‌లో విద్యావిధానానికి, ఉద్యోగ మార్కెట్ డిమాండ్లకు మధ్య ఉన్న అగాధాన్ని బయటపెట్టింది. ఆర్థిక సర్వే 2024-25 గణాంకాలను ఉటంకిస్తూ ఈ నివేదిక వెల్లడించిన అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే, భారత్‌లో కేవలం 8.25 శాతం మంది గ్రాడ్యుయేట్లు మాత్రమే తాము అభ్యసించిన చదువులకు, అర్హతలకు తగిన ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. అంటే మిగిలిన 91.75 శాతం మంది గ్రాడ్యుయేట్‌లు తాము చదివిన చదువుకు ఎటువంటి సంబంధం లేని పనుల్లో లేదా తక్కువ వేతనాల ఉద్యోగాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. లేదా అసలు ఉద్యోగమే లేకుండా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇది కేవలం నిరుద్యోగ సమస్య మాత్రమే కాదు, విద్యార్థుల చదువులకు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలనకు మధ్య ఏర్పడిన లోతైన అగాధం. ఈ సంక్షోభం ఎందుకు ఏర్పడింది, లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్న ఎందుకు ఏర్పడింది? లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్నా ఎందుకు నిరర్ధకంగా మారుతున్నాయో నివేదిక చెప్పింది. ఈ నివేదికలోని అంశాలు సంచలనం సృష్టిస్తున్నాయి. యువత తమ అమూల్యమైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ఖర్చు చేసి డిగ్రీలు పొందుతున్నప్పటికీ, ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన కనీస నైపుణ్యాలు వారిలో ఉండం లేదనే వాస్తవాన్ని ఈ నివేదిక నిరూపించింది. ఇది కేవలం ఒక విధానపరమైన పత్రం కాదు. భారత్‌లోని విద్యావ్యవస్థ మూలాలను ప్రశ్నించే ఒక తీవ్రమైన హెచ్చరిక మన విద్యా సంస్కరణలు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే దేశ ఆర్థిక పురోగతి దెబ్బతినే ప్రమాదం ఉంది. భారత్‌లో ఉన్నత విద్య కోసం విపరీతంగా ఖర్చు చేసిన, సంవత్సరాల తరబడి శ్రమించి పట్టాలు పొందుతున్న యువత సంఖ్య నానాటికీ పెరుగుతోంది. కానీ, ఈ డిగ్రీల వల్ల వారికి మంచి కెరీర్ లభించడం లేదు. భారత్‌లో ఉన్నత, టెక్నికల్ విద్యావ్యవస్థలో విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాలకు, శ్రామిక మార్కెట్ ఆశించే నైపుణ్యాలకు మధ్య ఉన్న పెద్ద లోపం స్పష్టంగా కనిపిస్తోందని నీతి ఆయోగ్ గుర్తించింది. అనేక విద్యాసంస్థల్లో ఇప్పటికే కాలం చెల్లిన సిలబస్ బోధిస్తున్నారు. పరిశ్రమల అవసరాలు వేగంగా మారుతున్నప్పటికీ, ఆ మార్పులకు అనుగుణంగా సిలబస్ మారడం లేదు. దీని వల్ల విద్యార్థులు సాధించే డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు వారి నైపుణ్యాలను ప్రతిబింబించలేకపోతున్నాయి. వారికి ఉపాధి కల్పించలేకపోతున్నాయి. ప్రస్తుత విద్యావ్యవస్థ కేవలం మార్కులు, పరీక్షల ఫలితాల ఆధారంగానే విజయాన్ని అంచనా వేస్తోంది. నిజమైన ఉపాధి సామర్థ్యాన్ని పెంచడం లేదు. డిగ్రీ పూర్తి చేసిన ఒక యువకుడు లేదా యువతి సమాంలోకి అడుగుపెట్టినప్పుడు , తాము సాధించిన చదువు మార్కెట్ అవసరాలకు ఎంతమాత్రం సరిపోవడం లేదని గ్రహిస్తున్నారు. ఈ పరిస్థితి గ్రాడ్యుయేట్లో నిరాశను పెంచుతోంది. భారత్‌లో సాధారణ సంప్రదాయ డిగ్రీల వైపు విద్యార్థులు విపరీతంగా ఆసక్తి చూపడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలోని గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. దే?శంలో అండర్ గ్యాడ్యుయేట్ కోర్సుల్లో చేసిన మొత్తం విద్యార్థుల సంఖ్య 3.4 కోట్లు. ఇందులో కేవలం బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సుల్లోనే ఏకంగా 1.13 కోట్ల మంది చేరారు. ఇక బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులను కలిపి చూస్తే 2 కోట్లకు దాటిపోతుందీ సంఖ్య. భారత్‌లో ఉన్నత విద్యా వ్యవస్థ ప్రస్తుతం ఒక భారీ ఫ్యాక్టరీలా మారింది. ఇది ఏటా లక్షలాది మంది గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తోంది. కానీ వారిలో ఎంతమంది ఉద్యోగానికి సిద్ధంగా ఉన్నారనే ప్రశ్న వచ్చినప్పుడు సమాధానం దొరకడం లేదు. దీనికి జనరిక్ డిగ్రీ వ్యవస్థే కారణం. ఈ సంప్రదాయ కోర్సులు విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పరీక్షిస్తాయే తప్ప వారిలో విశ్లేషణాత్మక ఆలోచనను, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని పెంచవు. ఈ కారణంగానే చాలా కంపెనీలు డిగ్రీలు ఉన్నప్పటికీ కొత్త గ్రాడ్యుయేట్‌లకు మళ్లీ మొదటి నుంచి శిక్షణ ఇవ్వాల్సి వస్తోంది. కనీసం ఈమెయిల్ రాయడం, ఎక్సెల్ షీట్ల తయారీ, టైపింగ్, లాంటి ప్రాథమిక నైపుణ్యాలు కూడా సంప్రదాయ బీఏ, బీఎస్సీ, కోర్సుల్లో నేర్పించడం లేదు. ఇది యువకులకు శాపంగా మారుతోంది. కార్పొరేట్ రంగానికి, ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు సంప్రదాయ చదువుల ద్వారా లభించపోవడంతో , దేశంలోని కోట్లాది మంది యువతకు ప్రభుత్వం ఉద్యోగాలే ఏకైక ఆశ్రయంగా మారుతున్నాయి. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు సాధించాలంటే కావాల్సిన నైపుణ్యాలు లేకపోవడం, ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వ కొలువుల వైపు పరుగులు పెడుతున్నారు. నీటి ఆయోగ్ తన నివేదికలో కేవలం సిలబస్‌లోని లోపాలను మాత్రమే కాకుండా కళాశాలల నిర్వహణలోని అనేక ఇతర లోపాలను కూడా ఎండగట్టింది. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థల్లో కరికులం దాటి విద్యార్థులకు లభించాల్సిన కనీస ఉపాధి మద్దతు కొరవడిందని పేర్కొంది.విద్యాసంస్థల్లోని విద్యార్థులు కనీసం ప్రొఫెషనల్ రెజ్యూమ్ ఎలా రాయాలి, మాక్ ఇంటర్వ్యూలు ఎలా నిర్వహించాలి, ఉద్యోగాల కోసం ఎలా శోధించాలనే విషయాలపై ఎటువంటి అవగాహన ఉండటం లేదు. దీని వల్ల విద్యార్థులు నేరుగా జాబ్ మార్కెట్‌లోకి వచ్చినప్పుడు ప్రతిభ ప్రదర్శించలేకపోతున్నారుఅధ్యాపకులు సరికొత్త టెక్నాలజీ, సబ్జెక్ట్ బోధిస్తున్నప్పటికీ వారికి పరిశ్రమల అవసరాలపై కనీస అవగాహన ఉండటం లేదు. తగిన మౌలిక సదుపాయాలు, ల్యాబ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితమవుతున్నారు. ఈ లోపాలు దేశంలో ఒక విషవలయాన్ని సృష్టిస్తున్నాయి. పరిశ్రమల యాజమాన్యాలు అనుభవం ఉన్న అభ్యర్థును కోరుకుంటాయి. కానీ కొత్త పట్టాలు పొందిన గ్రాడ్యుయేట్‌లకు ఎలాంటి ప్రాక్టికల్ అనుభవం ఉండటం లేదు. కళాశాలలు పరిశ్రమలతో అనుసంధానం కాకపోవడం వల్ల విద్యార్థులకు ఆ అనుభవాన్ని కల్పించలేకపోతున్నాయి.

# ఇప్పటికీ అంతే కొత్త పాళీ!

తాపీ ధర్మారావు తన జీవితంలో ఒక మూడేళ్ళపాటు ఒక్క ముక్క రాయలేదు. ఆ కాలం గురించి ఆయన ఇలా రాసారు: "...పూర్వపు రీతినే వ్రాసివేద్దామంటే, నా హృదయంలో కలిగిన మార్పు దానికి ఒప్పుకునేది కాదు. అందుచేత మౌనం కలిగింది నా కలానికి. దీనివల్ల స్నేహితులయిన పత్రికా సంపాదకులకి నాపై కోపం కూడా కలిగింది ఏమి చేయను? నాపై నాకే కోపం కలిగినపుడు ఇతరులకి కలగదా!..."

1933 నుంచి 1936 మధ్య ఆ మూడేళ్ళ కాలంలోనూ చేసినదేమిటో కూడా ఆయన రాసుకున్నారు: "మూడు సంవత్సరాలు--వెయ్యిరోజులు--దాటిపోయాయి. ఒక్క ముక్క అయినా వ్రాయలేదు... ప్రచురించడం అంతకన్నా లేదు. నిజమే, కాని, చదివినది మాత్రం చాలా ఉంది. దగ్గరదగ్గర 40, 50 వేల పేజీల సారస్వతం చదవగలిగాను. సారస్వతం అంటే ఎలాంటి సారస్వతం? ...దేశదేశాలలోనూ, ఖండఖండాలలోనూ ప్రఖ్యాతి పొందిన గ్రంథాలు. వందలకొద్దీ ఇతర భాషలలోకి తర్జుమా అయిన గ్రంథాలు, అన్ని జాతులవాళ్ళ పొగడ్తల్నీ, లక్షలకొద్దీ బహుమానాన్నీ పొందిన గ్రంథాలు. ప్రపంచంలోని జనులనీ, వాళ్ళ అభిప్రాయాలనీ ఒక్కసారి మార్చివేసిన గ్రంథాలు. రషియా, జర్మనీ, నార్వే, స్వీడను, ఫ్రాన్సు, ఇంగ్లండు, అమెరికా... ఈ దేశాలలో మిక్కిలి ఉత్తమమైన గ్రంథాలు. ఈ గ్రంథాలు కరువుదీర చదివాను. నా స్వభావాన్నిబట్టి చదివిన వాటిని గురించి విమర్శించుకున్నాను. ఆలోచించుకున్నాను. తరువాత ఆయా దేశాల్లో ఆ గ్రంథాలను గురించి విమర్శనలు చూశాను. నోబెల్ మొదలైన గొప్ప గొప్ప బహుమానాలు ఈ గ్రంథాలకెందుకిచ్చారో తెలుసుకున్నాను. దీని అంతటివల్ల నా అభిప్రాయాలు చాలా ఎక్కువగా మారిపోయాయి. మారక తప్పదు ఆ గ్రంథాలని చూచిన తర్వాత." ఈ మాటలన్నీ తాపీ ధర్మారావు పుస్తకం 'కొత్తపాళీ'లోని తొలి పేరాలు. రాయకుండా గడిపిన మూడేళ్ళ తర్వాత గూడవల్లి రామబ్రహ్మం నడిపిన 'ప్రజామిత్ర' పత్రికలో 1936 సంక్రాంతి సంచిక నుంచి ధారావాహికంగా ప్రచురింపబడిన ధర్మారావు వ్యాసాలే 'కొత్తపాళి' సంపుటి. అప్పటికి ధర్మారావు వయసు నలభైకు మించలేదు. ఆయన్ను వ్యావహారిక భాషా వైతాళికుడిగా మనం కొనియాడుతాం. ఘనమైన పత్రికా సంపాదకుడిగా గౌరవిస్తాం, తెలుగు సినిమాలకు చక్కని భాషను, స్క్రీన్ ప్లే విధానాన్ని ఇచ్చిన దార్శనికుడిగా కీర్తిస్తాం. అయితే తెలుగు సాహిత్య విమర్శకుడిగానూ ఆయన పేరు గట్టిగా చెప్పాల్సిన అవసరం ఉంది. ఇటీవల మళ్ళీ వారి రచనలు 'ఇనుప కచ్చడాలు', 'దేవాల యాలపై బూతు బొమ్మలు', 'సాహిత్య మొర్మరాలు', 'పాత పాళీ', 'కొత్తపాళీ' పుస్తకాలను జాగ్రత్తగా చదివాను. సాహిత్య విమర్శను కూడా బొరుగులు తిన్నంత సులువుగా అందివ్వగలిగిన ప్రతిభాశాలి తాపీ. 'కొత్తపాళీ' గురించి చాలామంది రాశారు, శ్లాఘించారు, తాపీవారికి పర్యాయపదంగా వాడారు. అయినా ఇప్పటికీ తెలుగు పాఠకులు 'కొత్తపాళీ'ని కొత్తగా, సమగ్రంగా, సవ్యంగా చూడాల్సి ఉందనే అనిపిస్తోంది. నిజానికి తాపీధర్మారావు 'కొత్తపాళీ' ద్వారా సాహిత్యరచనకు ఒక సిలబస్ రూపొందించారు. ఏది సాహిత్యం? ఎవరి కోసం ఆ సాహిత్యం? దాని ఉద్దేశ్యం ఏమిటి? ఎలా రాయాలి? అలానే ఎందుకు రాయాలి? -- అనే విషయాలపట్ల సమగ్రమైన అవగాహన కలిగిస్తారు. అలాగే కవి లేదా రచయిత నిల్చున్న కాలానికీ, సమయానికీ -- గతాన్నీ, గత సాహిత్యాన్ని ఎలా



చూడాలి? ఏమి స్వీకరించాలి? అలాగే భవిష్యత్తులో బాధ్యత ఏమిటి? అని కూడా చాలా సులువుగా బోధపడేట్టు విశ్లేషిస్తారు. సాహిత్య విమర్శకుడిగా ధర్మారావులో పాండిత్యం, విశ్లేషణ, ఓపిక విశేషంగా ఉన్నాయి. అంతకుమించి వారి విమర్శలో మనం చూడాల్సినవి మరిన్ని ఉన్నాయి:

అ) సాహిత్య విమర్శను రీడబుల్‌గా రాయడమూ, ఆ) హాస్యాన్ని, వ్యంగ్యాన్ని, వెటకారాన్ని పుష్కలంగా వాడటమూ, ఇ) ఎటువంటి ద్వేషం లేకుండా సహనం, సమన్వయంతో కూడిన దృష్టితో సాహిత్య పరిశీలన చేయడమూ, ఈ) హేతుబద్ధంగా ఏది ప్రయోజనకరమో, కాదో అని విశ్లేషించి చూపడమూ, ఉ) తెలుగునూ, తెలుగు సాహిత్యాన్ని నెత్తిన పెట్టుకు అవి మరింత ఉజ్జ్వలంగా ఉండాలనడమూ -- వెరసి నవనవోన్మేషంగా తెలుగు సాహిత్య విమర్శకు కొత్తచూపు ఇవ్వడమూ.

ఈ వ్యాసాలను 1955లో పుస్తకంగా వెలువరిస్తూ ఇలా అన్నారు: "...నాకు సంస్కృతం మీద ద్వేషమని కొందరయ్యలంటూంటారు. కాదు: నాకు కావాలి సంస్కృతం, కొద్దో గొప్పో ఇప్పటికీ చదువుకుంటుంటాను. అది గొప్ప రత్నాల గని. నిజమే. ఇష్టమున్నవాళ్ళు సంస్కృతం చదవవలసిందే, దానిలో ఉన్న విజ్ఞానం తెలుసుకోవలసిందే, ఆ విజ్ఞానాన్ని తెలుగులోనికి తీసుకురావలసిందే. అది కూడదనను. అనవసరంగా ఆ భాషను దిగుమతి చేయకండంటాను. తెలుగుతనం నిలుపమంటాను. అంతే..."

అలాగే కొత్తపాళీ చివరి వ్యాసం చివరలో ఇలా అంటారు: "...సాహిత్యాన్ని పట్టి ఆ జాతి వారి విజ్ఞానము, జీవన విధానము, ఆచారాలు, సంస్కృతి తెలుసుకోవడానికి వీలుండాలి. సాహిత్యంలో జాతి కనబడాలి. జాతికి సాహిత్యం అద్దంలాగుండాలి."

"తెలుగు కవి, తెలుగు రచయిత, తెలుగు ప్రజల జీవితంలో ఉండి వ్రాయాలి... తెలుగు సంస్కృతీ, తెలుగు గడ్డా, యుగయుగాల నుంచి వచ్చిన తెలుగు విజ్ఞానమూ తనకిచ్చిన శక్తీ, అతను తెలుగు ప్రజకి రుణపడి ఉన్నాడు. ఆ రుణం తీర్చాలి; తన ఇష్టం వచ్చినట్టు వినియోగించుకోకూడదు. మళ్ళీ తెలుగువాళ్ళకు తాను కొంత చెల్లించాలి," అని కూడా చెప్పారు తాతాజీ.

ఈ క్లారిటీ చూడండి: "...అందులో సంస్కృతమే ఉండనీయండి, తెలుగే ఉండనియ్యండి, ఇంగ్లీషు, హిందూస్తానీ మరేదయినా ఉండనీయండి. ఏమైనాసరే తెలియడం ప్రధానం..." అంటారు. 1936లో రాసిన మాటలు నేటికీ చాలామందికి ఎంతో అవసరమనిపిస్తుంటుంది -- కొన్ని సమయాలలో వినిపించే వాదనల రొద వింటూంటే!

**వారి 'కొత్తపాళీ' వ్యాసాల నుంచి కొన్ని పదునైన వాక్యాలు, పరిశీలనలు:**

1) తెనుగు చేస్తానని చెప్పి, మరింత సంస్కృతం గుప్పి తెలియకుండా చేయడం అక్రమం, తన పాండిత్యం ప్రదర్శించడానికే వ్రాసుకొనడమే అంటుంది మొల్ల-- నన్నయ గురించి.

2) జాను తెలుగు కోసమూ, ద్విపదల కోసమూ, తెలుగు ప్రజల గాథల కోసమూ చూచేవాళ్ళు కొంతమంది ఉండేవాళు ్ళ -- నన్నెచోడుడు, పాలకురికి సోమనాథుడు మొదలైన వాళు ్ళ. వీళ్ళ పేర్లే మొన్న మొన్నటిదాకా మనకు తెలియకుండా పోయాయి.

3) కవిసమయాలన్నారు, సాహిత్యసూత్రాలన్నారు, కావ్యమర్యాదలన్నారు, నాటకలక్షణాలన్నారు, వెయ్యిపేర్లు చెప్పారు. పదివేల నియమాలు దింపారు... ఇవన్నీ సంస్కృతం రేవులో నుంచే దిగుమతి.

4) పగలు కలువపువ్వులు వికసించి ఉండటం ఎంతమంది చూచారు కాదు? అవి కలువలు కావంటారా?

5) తెలుగులో తెలుగు సాహిత్యాన్ని చూపాలి. సంస్కృతం పరిచయం వల్ల మరింత అభివృద్ధి పొందడానికి బుద్ధిపుట్టాలి. గాని బానిస బుద్ధి పుట్టిపోకూడదు.

6) కృష్ణరాయ చక్రవర్తినీ, ఆతని ఆముక్తమాల్యదా చూడండి. ఆ ఊహాచాతురీ ఆ ప్రపంచ పర్యావలోకనమూ, ఆ కవిత్వదృష్టీ చూచినవాళ్ళకి అతడు గ్రుడ్డి వ్రాతగాడు కాక, ఒక నూరు కళ్ళున్న వ్రాతగాడిలా కనిపిస్తాడే!

7) పేరుగాంచిన ప్రబంధాలని మనం కొంచెం జాగ్రత్తగా చూడాలి. వాటిని కేవలం పారవేయకూడదు. అలా పారవేసినట్టయితే ఆంధ్రసారస్వత జీవనంలో మూడు, నాలుగు వందల సంవత్సరాలు వ్యర్థమయిపోయినట్టే అవుతుంది. అంత నష్టానికి ఎవరు ఒప్పుకోగలరు?

8) గ్రంథాలలో స్త్రీ పురుష సాంగత్య విషయంలోని సంగతులన్నీ మడికట్టుకుని విడిచిపెడితే బాగుండదు.

9) వేడివేడినెత్తురుతో జీవయాత్ర సాగిస్తూ ఉన్న తెలుగు ప్రజలకి మనసాహిత్యంలో జాగా లేకపోయింది. జావా, సుమత్రా ద్వీపాలకి వెళ్ళి వలసలు ఏర్పాటు చేసే చేవగలిగిన తెలుగు తనానికి జాగా లేకపోయింది. పడవలు కడుతూ, సముద్రాలు దాటిన తెలుగు సాహసానికి జాగా లేకపోయింది. ఇంతెందుకు, బ్రతికి ఉన్న తెలుగుకు జాగా లేకపోయింది.

ఎనభైయ్యేళ్ళ క్రితం రాసిన 'కొత్తపాళీ' సాహిత్య విమర్శలో సహనం, సమన్వయం, హేతుబద్ధత, తార్కికత, తెలుగు మీద మనకుండాల్సిన గురి -- మరీ ముఖ్యంగా హాయిగా, అలవోకగా చదివేలా రాయగలగడం -- వంటి కోణాలలో నేటికీ మనకు అవసరం.

# అమెరికా పర్యటన రద్దు అందుకేనా!

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రచారం చేసుకున్న తెలంగాణ రైజింగ్ విదేశీ యాత్రలో భాగంగా అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం చర్చకు దారితీసింది. కేంద్రం రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించలేదని, సీఎం ప్రతిపాదించిన అమెరికా పర్యటన కార్యక్రమం ఆయన పదవికి, పర్యటన ఉద్దేశానికి తగిన విధంగా లేదని విదేశాంగశాఖ స్పష్టం చేయడం రాష్ట్ర ప్రభుత్వ విధానపరమైన అవగాహనా లోపానికి నిదర్శనం. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం నిర్ణయంలో రాజకీయ కోణం ఉన్నదని ఆరోపిస్తున్నది. ఈ నేపథ్యంలో అసలు లోపం ఎక్కడుంది? కేంద్రంలోనా, రాష్ట్ర ప్రభుత్వ పర్యటన ప్రణాళికలోనా అనేదే ఇప్పుడు ప్రశ్న.

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటన సాధారణ వ్యక్తిగత పర్యటన కాదు. ఆ యన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతినిధి. అందువల్ల ఎవరిని కలుస్తారు? ఎందుకు కలుస్తారు? ఆ సమావేశాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఏం ప్రయోజనం? ఎంత పెట్టుబడి వచ్చే అవకాశం ఉన్న ది? ఎన్ని ఉద్యోగాలు సృష్టించగలరు? ఏ సాంకేతికత లేదా విద్యా భాగస్వామ్యాలు ఏర్పడుతా యి? గతంలో కుదుర్చుకున్న ఎంవోయూ లో ఎ న్ని అమలయ్యాయి? వంటి అంశాలతో స్పష్టమై న ప్రణాళిక ఉండాలి. ప్రభుత్వ ఖర్చుతో విదేశాలకు వెళ్లి, కొందరు ప్రతినిధులను కలువడం, ఫొ టోలు దిగడం, కొన్ని ఒప్పందాలు చేసుకోవడం మాత్రమే పర్యటన విజయానికి ప్రమాణం కాదు. తెలంగాణ రైజింగ్ పేరుతో అమెరికాలో పెట్టుబడులు, పరిశ్రమలు, టెక్ సంస్థలను తెలంగాణకు ఆహ్వానించడమే ప్రధాన లక్ష్యమైతే, గత విదేశీ పర్యటనల ఫలితాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలి. దావోస్ వంటి అంతర్జాతీయ వేదికల్లో భారీ పెట్టుబడుల ప్రకటనలు, ఎంవోయూలు కుదుర్చుకోవడం సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. కానీ వాటిలో ఎన్ని వాస్తవ పెట్టుబడులుగా మారాయి? ఎన్ని పరిశ్రమలు క్షేత్రస్థాయిలో ఏర్పడ్డాయి? ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు ఉండా లి. ఎంవోయూ కుదరడం విజయానికి మొదటి అడుగు మాత్రమే. అది పరిశ్రమగా, పెట్టుబడిగా, ఉద్యోగంగా మారినప్పుడే ప్రభుత్వ పర్యటనకు నిజమైన ఫలితం వచ్చినట్టు భావించాలి. రేవంత్‌రెడ్డి లండన్ పర్యటన కూడా ఇదే కోణంలో పరిశీలించాల్సిన అంశం. ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో తెలంగాణకు విద్య, పరిశోధన భాగస్వామ్యాలు ఏర్పడాలని కోరుకున్నట్టు ప్రభుత్వం



ప్రకటించింది. విదేశీ విశ్వవిద్యాలయాలు రాష్ట్రానికి రావడం, అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు ఏర్పాటు కావడం విద్యార్థులకు ఉపయోగకరమని తెలిపింది. అయితే అదే సమయంలో తెలంగాణలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పరిస్థితిని కూడా ప్రభుత్వం సమీక్షించాలి. అధ్యాపకుల ఖాళీలు, పరిశోధన నిధులు, ప్రయోగశాలలు, హాస్టళ్లు, మౌలిక వసతులు వంటి సమస్యలపై విద్యార్థులు ఆందోళన చెందుతుంటే, ముందుగా మన విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంటుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రకటించిన నిధుల పరిస్థితి ఏమిటి? జిల్లాల్లోని విశ్వవిద్యాలయాలకు అవసరమైన నిధులు ఎందుకు అందడం లేదు? ఉన్నత విద్యా రంగంలో అధ్యాపకుల నియామకాలు, పరిశోధనలకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తున్నది? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా విదేశీ విశ్వవిద్యాలయాలను ఆహ్వానించడం మాత్రమే విద్యా సంస్కరణగా భావించలేం. విదేశీ సంస్థలు రావాలి, అదే సమయంలో తెలంగాణ విద్యాసంస్థలను కూడా ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలి.

ఈ వ్యవహారంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అమెరికా పర్యటన కూడా ప్రస్తావనకు వస్తున్నది. ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఉప ముఖ్యమంత్రి దాదాపు రెండు వారాలు అమెరికాలో పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామికవేత్తలను కలువడం ప్రభుత్వ లక్ష్యమైతే, ఆ పర్యటనలోనే తెలంగాణ రైజింగ్ కోసం పెట్టుబడులను ఎందుకు సమీకరించలేదనే ప్రశ్న తలెత్తుతున్నది. ఇద్దరు ముఖ్య నాయకుల పర్యటనల మధ్య సమన్వయం ఎందుకు లేదు? ఎవరి బాధ్యత ఏమిటి? ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

దీనిని వ్యక్తిగత ప్రతిష్ట సమస్యగా కాకుండా పరిపాలనా సమన్వయ సమస్యగా చూడాలి. రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనల విషయంలో ప్రచారానికి, ఫలితానికి మధ్య తేడా ఉన్నది. పర్యటనకు ముందు భారీ పెట్టుబడుల ప్రకటనలు రావడం కంటే, పర్యటన తర్వాత వాటి అమలుపై ప్రజలకు నివేదిక ఇవ్వడం ముఖ్యం. సంస్థ పేరు, పెట్టుబడి మొత్తం, స్థాపించే ప్రదేశం, అమలు దశ, ఉద్యోగాల సంఖ్య వంటి వివరాలను ప్రభుత్వం ప్రజలకు అందించాలి. అప్పుడే తెలంగాణ రైజింగ్ ఎంతవరకు వాస్తవమో తెలుస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లోని అంతర్గత అసంతృప్తి నెలకొన్నది. మంత్రులు-ఎమ్మెల్యేల మధ్య మాట ల యుద్ధం ముదురుతున్నది. ప్రభుత్వ సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వం లో సమన్వయం, సహకారం బలహీనంగా ఉన్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి విదేశీ పర్యటన వ్యవహారం ఆ విమర్శలకు మరింత బలం చేకూర్చింది. మొత్తానికి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం కేవలం రాజకీయ వివాదం కాదు. పాలనా ప్రణాళిక, పారదర్శకత, పెట్టుబడుల ఫలితాలు, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు అనే నాలుగు కోణాల్లో చూడాల్సిన అంశం. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన పర్యటన ప్రణాళికలోనే లోపాలున్నాయా? అనే ప్రశ్నకు పూర్తి సమాధానం, రాష్ట్ర ప్రభుత్వమే వెల్లడించాలి. మరోవైపు కేంద్ర ప్రభుత్వ వర్గాల విశ్వసనీయ సమాచారం జాతీయ మీడియా పలు కథనాలు ఇస్తున్నది. రేవంత్ పర్యటన షెడ్యూల్‌లో న్యూయార్క్ మేయర్ జోరాన్ మమ్దానీతో భేటీ ఉన్నట్టు తెలుస్తున్నది. ఆయన గతంలో పీఎం మోదీకి వ్యతిరేకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే రేవంత్‌రెడ్డి పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించినట్టు కథనాలు వస్తున్నాయి. అయితే, విదేశీ పర్యటనల అసలు విలువ విమాన ప్రయాణాల్లోనూ, భారీ ప్రచారంలోనూ ఉండదు. పెట్టుబడులు పరిశ్రమలుగా మారడం, పరిశ్రమలు ఉద్యోగాలు సృష్టించడం, విద్యా ఒప్పందాలు విద్యార్థులకు ప్రయోజనం కలిగించడం, సాంకేతిక భాగస్వామ్యాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి. మంత్రులు-ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం ముదురుతున్నది. ప్రభుత్వ సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వంలో సమన్వయం, సహకారం బలహీనంగా ఉన్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి విదేశీ పర్యటన వ్యవహారం ఆ విమర్శలకు మరింత బలం చేకూర్చింది.

## తెలంగాణ ఓపెన్ స్టేట్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో కాల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం: కెప్టెన్ అబ్బ గోని శివరాం గౌడ్

కాప్రా ఆగస్టు 24 (వార్త ప్రతినిధి)



తెలంగాణ యూత్ & స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన "ఓపెన్ స్టేట్ ఛాంపియన్‌షిప్ 2026" లో కాల్ పబ్లిక్ స్కూల్ బాస్కెట్ బాల్ కెప్టెన్ అబ్బ బోని శివరాం గౌడ్ జట్టు ఘన విజయం సాధించి రన్నరప్‌గా నిలిచింది.నగరంలో కాప్రాలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా పలు పాఠశాలల జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సి.ఏ.ఎల్.పి.ఎస్ అద్భుత ప్రదర్శన కనబర్చి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. విజేతలకు ఫిట్ ఇండియా మరియు యువజన సేవల ప్రతినిధుల సమక్షంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో నిర్వాహకులు ట్రోఫీని అందజేశారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి మెడల్స్‌తో మెరిశారు.
ఈ విజయం సాధించిన సి.ఏ.ఎల్.పి.ఎస్ జట్టు సభ్యులను, వారి శిక్షకులను పాఠశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని వారు తెలిపారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం మట్టేవాడ ప్రభుత్వఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భోజన తయారీ, వడ్డింపు ప్రక్రియలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం విషయంలో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు.

## రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలనుసరం

– పర్యవేక్షిస్తున్న లక్ష్మణ్ చంద కాంగ్రెస్ పార్టీ నాయకులు

లక్ష్మణ్ చందా, ఆగష్టు 24(మీ వార్త న్యూస్)



మండల కేంద్రంలోని లక్ష్మణ్ చందా గ్రామం, వడ్యాల్ గ్రామం మధ్యలో ఇరుకుగా ఉన్న రోడ్డు వెడల్పుగా చేయాలనీ వారం రోజుల క్రితం లక్ష్మణ్ చందా కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ వెళ్లి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన మంత్రి వారం రోజుల్లోనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. లక్ష్మణ్ చందా మండల హెడ్ క్వార్టర్ ఊరు మధ్యలో డబల్ లైన్ రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు ఆర్ అండ్ బి ఏ ఈ అంజనేశ్వర్ కొలతలు చేసి పంపడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్ర నరేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, పార్పెల్లి మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్ ,బొజ్జ రవి, మల్లేష్, నగేష్,రవి, కల్లెడ భూమన్న, వెంకటి, వినేష్, వడ్యాల్ ఉప సర్పంచ్ రవీందర్, ఆత్మ డైరెక్టర్ కిరణ్ సింగ్ ఠాకూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యూ దేవేందర్ నగర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమం

జవహర్ నగర్ ఆగస్టు 24: (వార్త ప్రతినిధి)



జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని న్యూ దేవేందర్ నగర్‌లో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించి మాట్లాడుతు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, పేదలకు రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం కు దక్కుతుందని శాంతి కోటేష్ గౌడ్ పేర్కొన్నారు, ఈ వేడుకకు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళేపల్లి సదానంద్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ గౌడ్, వీర భాస్కర్, కొలిపాక సాయికిరణ్, మంద ఆనంద్, గజ్వేల్ శంకర్, వేంకటేష్, శ్రీనులతో పాటు పలువురు సీనియర్ నాయకులు, స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరంగల్ జిల్లా వన మహోత్సవ లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

– రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





రేపు జిల్లావ్యాప్తంగా భారీగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలి. మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలి. వరంగల్ జిల్లా, వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
సోమవారం, వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత, చీఫ్ క్యాన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమ్ నాయక్ మరియు సంబంధిత అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.
ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటివరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు.
రేపు వన మహోత్సవంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు.
ప్రతి మండలం, గ్రామం, పట్టణ ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.
అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులను పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి, కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.
మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలను నాటాలని ఆదేశించారు.
నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని అన్నారు.
దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, వన మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని మంత్రి ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వన మహోత్సవ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లా టార్గెట్ పూర్తి చేయుటకు అన్ని శాఖల అధికారులు తో ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,
డి ఆర్ డి ఓ నాగ పద్మజ, వరంగల్ ఆర్డీవో సుమ ,
ట్రైనీ కలెక్టర్ ,
డిఈఓ రంగయ్య నాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.







జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఎస్‌బ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణికి మొత్తం 145 దరఖాస్తులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు 42, జీడబ్ల్యూఎంసీ కి 26 , హౌసింగ్ శాఖకు 14, డీఆర్డీవో 14, ఇతర శాఖలకు సంబంధించిన 49 దరఖాస్తులు వచ్చాయి. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ, సమగ్రంగా పరిశీలించి ముందు ప్రాధాన్యత తో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ డీఆర్డీవో పరిధిలోని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి ఉదయం 10 గంటలకు ప్రారంభమైనదని అందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యపై వచ్చిన వినతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ట్రైలరింగ్‌లో ప్రావీణ్యం కలిగిన వారికి ట్రైలరింగ్ లో ఉపాధి అవకాశాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం మండలాల పరిధిలో కూడా ప్రజావాణి నిర్వహించడం జరుగుతోందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ఏదేని పెన్షన్ తదితర సమస్యలు పై మండల పరిధిలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ డా. రాజారెడ్డి పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వినతులను సమర్పించారు.

# ప్రజావాణి దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కారించాలి :బల్దియా కమిషనర్ వెంకన్న





మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం గత వారం ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులను విభాగాల వారీగా సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా, నిర్దేశిత గడువులో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో 72 దరఖాస్తుల స్వీకరణ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 72 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి.

- టౌన్ ప్లానింగ్: 30
- ఇంజినీరింగ్: 15
- హెల్త్ అండ్ శానిటేషన్: 05
- రెవెన్యూ: 14
- నీటి సరఫరా: 07
- హార్టికల్చర్: 01

మొత్తం: 72 దరఖాస్తులు

అనంతరం అధికారులతో కమిషనర్ పన్నుల వసూళ్లపై సమీక్షిస్తూ పన్నుల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశించిన పన్ను వసూలు లక్ష్యాలను ఎప్పటికప్పుడు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ప్రతి మూడు సంవత్సరాలకు సెప్టిక్ ట్యాంకుల శుభ్రత నగర పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా సెప్టిక్ ట్యాంకుల శుభ్రతపై అధికారులు, ప్రజల్లో అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. నగరంలోని అమ్మవారిపేటలో ఇటీవల 150 కేఎల్‌డీ సామర్థ్యంతో సెప్టిక్ ట్యాంక్ మల వ్యర్థాల శుద్ధి ప్లాంట్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.
నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేయించుకోవాలని, నగరంలో నివసించే బల్దియా అధికారులు తమ గృహాల్లోని సెప్టిక్ ట్యాంకులను కూడా నిర్ణీత వ్యవధిలో శుభ్రం చేయించుకోవాలని సూచించారు. ఇది కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణతో పాటు నగర పారిశుద్ధ్య నిర్వహణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.
సెప్టిక్ ట్యాంకుల నుంచి మల వ్యర్థాల సేకరణ కోసం బల్దియా 29 సెప్టిక్ ట్యాంకర్ వాహనాలకు అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. అధికారులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అద్దె ఇళ్లలో నివసించే అధికారులు సంబంధిత ఇంటి యజమానులు కూడా నిర్ణీత వ్యవధిలో సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేయించుకునేలా ప్రోత్సహించాలని కమిషనర్ కోరారు.
ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు, పన్నుల అధికారి రామకృష్ణ అన్ని విభాగాల అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

- అర్జీలను పెండింగ్ లో ఉంచొద్దు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ హనుమకొండ జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార చర్యల గురించి వర్చువల్ గా ఆర్డీవోలు,తహసీల్దారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

ప్రజావాణి పోర్టల్ లో వివిధ శాఖలకు సంబంధించి అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులు గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి అర్జీలను అత్యవసరంగా పరిగణించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సరిగ్గా విచారణ చేసి వాటిపై తీసుకున్న చర్యలను అధికారులు తెలియజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సమయానికి హాజరు కావాలన్నారు. ప్రజావాణి అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యల నివేదిక ( యాక్షన్ టేకెన్ రిపోర్ట్) సరిగ్గా లేకపోతే చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా కారుణ్య నియామకాలను భర్తీ చేసేందుకు శాఖల వారీగా వివరాలను తెలియజేయాలన్నారు.

మంగళవారం నిర్వహిస్తున్న వన మహోత్సవం



కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగళవారం నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమం గురించిన వివరాలను అధికారులకు జిల్లా అటవీ శాఖ అధికారి ముకుంద రెడ్డి వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హనుమకొండ వసతి గృహాల్లో సకల సదుపాయాలు

- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు .సోమవారం హనుమకొండ గోకుల్ నగర్ లోని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ముందుగా వసతి గృహంలో ఉంటున్న విద్యార్థుల సంఖ్య గురించి ఆరా తీశారు, వారు ఎక్కడెక్కడి నుండి వచ్చారు,అలాగే వసతి గృహం లో ఉన్న సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అనంతరం సీసీ కెమెరాల పనితీరును, వంటకు ఉపయోగించే పప్పు దినుసులు, బియ్యం, గుడ్ల నాణ్యత



ను పరిశీలించి వాటి సరఫరా గురించిన వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అనంతరం వంటశాలకి వెళ్లి భోజన తయారీ తీరు గురించి తెలుసుకొని.... విద్యార్థులతో మాట్లాడుతూ... ఈరోజు ఎం టిఫిన్ పెట్టారు...రుచికరంగా ఉందా అని కలెక్టర్ ఆరా అడిగారు .కిచెన్ షెడ్ మరమ్మత్తు పనుల పురోగతి ని తెలుసుకొని పలు సూచనలను కలెక్టర్ తెలుపుతూ....వాటర్ పోవడానికి డ్రైనేజి వ్యవస్థ బాగుండాలని... నీరు ఎక్కడ ఆగకుండా ఉండేలా చూడాలన్నారు.



వర్షపు నీటి సంరక్షణకు కావాల్సిన చర్యలను చేపట్టాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను పరిశీలించి.... వసతి గృహంలో పరిసరాలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని,వసతి గృహ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని వార్డెన్ కి తెలియజేశారు. అలాగే విద్యార్థులు కూడా బాగా చదువుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా... సమయాన్ని వృధా చేయకుండా...ఒక లక్ష్యం పెట్టుకొని అందుకు తగ్గట్టు గా కష్టపడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుదాస్ సురేందర్‌రావుకు 'కీర్తి పురస్కారం--2026'

- దీకొండ సారంగపాణి, కూనమళ్ల శంకర్ బృందంతో నాలుగు దశాబ్దాల కళా ప్రస్థానం

మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని జె.బి. కల్చరల్ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో, సొసైటీ అధినేత జడల శివ నేతృత్వంలో ఆగస్టు 22, 23 తేదీల్లో నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించిన 'ఓరుగల్లు జానపద స్వరాల జల్లు--2026' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జానపద కళారంగానికి విశేష సేవలందించిన కళాకారులకు 'కీర్తి పురస్కారం--2026' అవార్డులను ప్రదానం చేశారు. కీర్తిశేషులు దీకొండ సారంగపాణి, కూనమళ్ల శంకర్‌లతో కలిసి పాటలు పాడుతూ, ప్రదర్శనలు ఇస్తూ జానపద కళకు సేవలందించిన కళాకారులను ఈ పురస్కారాలతో సత్కరించారు. ఈ క్రమంలో సీనియర్ జానపద గాయకుడు విష్ణుదాస్ సురేందర్‌రావుకు 'కీర్తి పురస్కారం--2026' అందజేశారు. కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో పుట్టి పెరిగిన సురేందర్‌రావు చిన్ననాటి నుంచే పాటలపై ఆసక్తి పెంచుకుని, గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదిగారు. నాలుగు దశాబ్దాలుగా వరంగల్ ప్రాంతంలో దీకొండ సారంగపాణి, కూనమళ్ల



శంకర్ బృందాలతో కలిసి అనేక జానపద ప్రదర్శనలు ఇచ్చి విశేష గుర్తింపు పొందారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు వేదికలపై తన గానంతో ప్రేక్షకులను అలరించిన సురేందర్‌రావు అనేక అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. ఆయన కళా ప్రస్థానంలో గేయ రచయిత, కళాకారుడు తెల్లం మురళీమధు అందించి వాటిని సురేందర్‌రావుతో పాడించి జానపద కళారంగంలో తనదైన గుర్తింపు పొందారు. తనకు 'కీర్తి పురస్కారం--2026' అందజేసిన జె.బి. కల్చరల్ సొసైటీ అధినేత జడల శివకు విష్ణుదాస్ సురేందర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తన కళా ప్రస్థానానికి మరింత ప్రోత్సాహాన్ని అందించిందని ఆయన పేర్కొన్నారు.

# ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యను ఖండిస్తున్నాం..: ట్రస్మా

(మన మీ వార్త న్యూస్):-

నల్గొండ జిల్లాలో పాఠశాల కరస్పాండెంట్ రూపారెడ్డి దారుణ హత్యను ఖండిసున్నామని ట్రస్మా రాష్ట్ర కోశాధికారి జయసింహ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నిత్యానందం అన్నారు. సోమవారం నగరంలో ట్రస్మా ఆధ్వర్యంలో కరస్పాండెంట్ రూపారెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.

**ఉపాధ్యాయుల భద్రతకు చర్యలు తీసుకోవాలి..**

నగరంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల ఉపాధ్యాయుల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీ సాయి చైతన్యకు మెమోరాండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాఠశాల కరస్పాండెంట్ రూపారెడ్డి దారుణ హత్యకు గురైన సంఘటన విద్యా రంగాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. విద్యాసంస్థలను నిర్వహిస్తూ సమాజానికి సేవ చేస్తున్న ఒక మహిళా పాఠశాల నిర్వాహకురాలు ఇలాంటి దారుణ ఘటనకు గురికావడం అత్యంత బాధాకరమని తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు.

**భవిష్యత్తు తీర్చిదిద్దే వారిపైనే..**

పాఠశాల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు ప్రతిరోజు వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని జయసింహ గౌడ్? పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం వల్ల విద్యారంగంలో పనిచేస్తున్న వారిలో భయాందోళనలకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ట్రస్మా తరపున కొన్ని డిమాండ్లను సీపీ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు.




రూపారెడ్డి హత్య కేసును అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేసి, నిందితులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కేసులో దర్యాప్తును వేగవంతం చేసి, నిజానిజాలను పూర్తిగా వెలికితీసి, బాధ్యులందరికీ కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, గుర్తింపు పొందిన పాఠశాలల కరస్పాండెంట్లు, యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులకు భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల వద్ద, ముఖ్యంగా పాఠశాల యాజమాన్యాలు సిబ్బంది భద్రతకు అవసరమైన ప్రాంతాల్లో పోలీసు పర్యవేక్షణ, భద్రతా చర్యలను బలోపేతం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా సెక్రెటరీ అరుణ్, జిల్లా కోశాధికారి ఉప్పల మధు, నరసింహారావు, మోహన్, జనార్ధన్, పృథ్వీ, పాఠశాల శ్రీనివాస్, నాగరాజు, రమేష్, ప్రభాదేవి, కవితా, ధర్మరాజు, రమేష్, ఇతర కరస్పాండెంట్లు, ట్రస్మా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 24 ,( మీ వార్త న్యూస్ ).



ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్? ప్రజావాణిలో ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాం

(మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 24, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



పోలీస్ ప్రజావాణిలో ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. నగరంలోని సీపీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించారు.

32 మంది బాధితుల నుంచి..

కార్యాలయంలో సోమవారం 32 మంది బాధితుల నుంచి సీపీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశామన్నారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్?శాఖ పనిచేస్తుందని సాయిచైతన్య పేర్కొన్నారు.

## సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలి





(మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 24, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యను యథాతథంగా కొనసాగించాలని ఏబీవీపీ ఇందూరు జిల్లా కన్వీనర్ అక్షయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంస్థ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడారు.

**- టెక్నికల్ ఎడ్యుకేషన్ సిస్టం 'పాలిటెక్నిక్' దెబ్బతినే అవకాశం**

ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మార్పుల వల్ల పాలిటెక్నిక్ కళాశాలలు దెబ్బతినే అవకాశం ఉందని అక్షయ్? పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు అనేవి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అందుబాటులో ఉండే ఒక చక్కని నాణ్యమైన విద్యావ్యవస్థ అని అన్నారు. అలాంటి ఈ సాంకేతిక విద్యను ప్రైవేట్ సంస్థల్లో విలీనం చేసి ఇంజినీర్ కావాలనే వారి కలల్ని దూరం చేసి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాలిటెక్నిక్? కాలేజీల్లో మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక కోర్సులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల అనుసంధానం, మెరుగైన ప్లేస్‌మెంట్లు కల్పించాలననారు. దానిని వదిలేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో 'శక్తి'అనే విభాగంలో చేర్చి ఉన్నత విద్యకు లక్షల మంది విద్యార్థులను దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే.జీవో నం.97 రద్దు చేయాలని డిమాండ్? చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, చరణ్, నితిన్, ఆదర్శ్ పాల్గొన్నారు.



## నాచారం డివిజన్‌లో రూ.46 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీకారం

**నాచారం, ఆగస్టు 24 ( మన మీ వార్త):**



నాచారం డివిజన్‌లో మొత్తం రూ.46 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోమవారం శ్రీకారం



చుట్టారు.నాచారం డివిజన్ రామ్‌రెడ్డి నగర్‌లో గోల్డ్‌మ్యాన్ భద్రయ్య వీధితో పాటు ఇతర వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్‌లతో కలిసి పారంభించారు.అదేవిధంగా నాచారంలోని ఎంతో పురాతనమైన చిన్న స్కూల్ భవనం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం భారీ వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరడంతో, అప్పటి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చొరవతో ఆ భవనాన్ని కూల్చివేయడం జరిగింది. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ఈ స్థలంలో నూతన భవనం నిర్మించాలని పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులను కోరడం జరిగింది. ఎట్టకేలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు రూ.16 లక్షలు మంజూరయ్యాయి.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాచారం అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్, రామారావు, నాచారం మరియు హెచ్ఎంటీ నగర్ డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రామ్‌రెడ్డి నగర్ కాలనీవాసులు, నాచారం గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



మంగళవారం నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత, వరంగల్ ఆర్డీవో సుమ,సంబంధిత అధికారులతో పరిశీలించారు. రంగసాయిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణాలను సందర్శించిన కలెక్టర్, రేపు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పాల్గొననున్న వన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పరిశీలన లో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి నాగ పద్మజ, డిహెచ్ఎస్ఒ శ్రీనివాసరావు, వరంగల్ కిలా వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్ ఇక్బాల్ ఫారెస్ట్ అధికారులు తదితరులు ఈ పరిశీలనలను జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

## కుటుంబ తగాదాలతో వృద్ధురాలు అదృశ్యం

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి ఆగస్టు (24):**



కుటుంబ తగాదాల నేపథ్యంలో ఓ వృద్ధురాలు ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన మండలంలోని పోతులబోగుడ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతులబోగుడ గ్రామానికి చెందిన బత్తుల పెంటమ్మ (60)కు ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.ఆదివారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో పెంటమ్మ తన చిన్న కుమారుడితో గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది.
ఈ విషయాన్ని పెద్ద కుమారుడు నర్సింలు తన చెల్లెలు శివలక్ష్మికి ఫోన్ చేసి తెలియజేశారు.దీంతో శివలక్ష్మి వెంటనే పోతులబోగుడ గ్రామానికి చేరుకుని తల్లి కోసం వెతికారు.చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బంధువుల ఇళ్లలో కూడా గాలించినప్పటికీ పెంటమ్మ ఆచూకీ లభించలేదు. కూతురు పెద్దబోయిన శివలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోబిజెపి పట్టణ అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్ కు సన్మానం

**మీ వార్త ఆగస్టు 24 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



సూర్యాపేట: సూర్యాపేట పట్టణ బిజెపి అధ్యక్షులు గా ఇటీవల ఎన్నికైన బూర మల్సూర్ గౌడ్ ను పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం బిసి సంక్షేమ సంఘం అధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుంకర కిరణ్, ముద్దంగుల యాదగిరి, బెజవాడ జగన్ గౌడ్, వెంకన్న గౌడ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఫీజుల బకాయిలపై బీజేపీ పోరాటం

# సంపూర్ణ సంఘీభావం తెలిపిన పోతగాని గోపాల్ గౌడ్







**నాచారం, ఆగస్టు 24 ( మన మీ వార్త):**

విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ సంపూర్ణ సంఘీభావం తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లింపుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గోపాల్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులు, వారి భవిష్యత్తుపై ప్రభావం పడకుండా ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కొనసాగుతున్న నిరాహార దీక్షా శిబిరానికి వెళ్లిన గోపాల్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఫీజు బకాయిల సాధన కోసం చేపట్టిన పోరాటానికి తన పూర్తి మద్దతును ప్రకటించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని ఆయన అన్నారు.
ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గోపాల్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ యోగేశ్వర్ రెడ్డి, గందమల్ల గోపి, క్రాంతికుమార్, మంజుల వాణి, సబితా యాదవ్, విజేత తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో... మామను హత్య చేసిన అల్లుడు

**- పీఎస్ లో ఫిర్యాదు చేసిన భార్య**

**జవహర్ నగర్ ఆగస్టు 24: (వార్త ప్రతినిధి)**

అల్లుని చేతిలో మామ హత్యకు గురైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని దొండ తోట సాయి నగర్ లో లింగనోళ్ళ అండాలు భర్త మొగిలి(44)తో కలిసి నివసిస్తున్నారు. ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు మొగిలి పొరుగు వారితో తరచుగా గొడవలు జరుగుతున్న కారణంగా గత పది సంవత్సరాల నుండి ఈ దంపతులు సాయిబాబా కాలనీలో నివసిస్తున్నారు. ఈనెల 23వ తేదీన దొండ తోటలోని తన పెద్ద కుమార్తె ఇంటికి బోనాల ఉత్సవాలకు రాగా



ఆదివారం సాయంత్రం బయటికి వెళ్లి రాత్రి 8 గంటలకు ముఖంపై గాయాలతో మొగిలి తిరిగి వచ్చాడు. తర్వాత మొగిలి తన అల్లుడు శివతో గొడవకు దిగినట్టు తెలిసింది. ఈ క్రమంలో జరిగిన వాగ్వివాదంలో మొగిలి అల్లుని ఇల్లుని ధ్వంసం చేసి విద్యుత్ వైరును తొలగించి శివకు చెందిన మోటార్ సైకిల్ ని కూడా ధ్వంసం చేశాడు. దీంతో కోపోద్రిక్తుడైన అల్లుడు శివ సుత్తి తో మొగిలితలపై రెండుసార్లు బలంగా కొట్టగా మొగిలి స్పృహ కోల్పోగా శివ అక్కడ నుంచి పారిపోయాడు. ఈ మేరకు మొగిలి భార్య 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చి మొగిలిని పరీక్షించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిపారు. ఈ మేరకు తన భర్త మొగిలిని అల్లుడు శివ సుత్తితో తలపై కొట్టడం వల్లనే మృతి చెందాడని, భార్య అండాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు తన భర్త మరణానికి కారణమైన శివ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి ఎన్నిక చెల్లదు..

**(మన మీ వార్త న్యూస్) : ఆగస్టు 24, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

జిల్లాలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఓ వ్యక్తి స్వయంగా ప్రకటించుకున్నాడని.. అతడి ఎన్నిక చెల్లదని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపల్లి సాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడారు.

**స్వయంప్రకటనపై అభ్యంతరం**

ఈ సందర్భంగామునిపల్లి సాయిరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని సర్పంచ్‌లకు, అలాగే 32 మండలాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక వ్యక్తి తానే జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం చెల్లదన్నారు. జిల్లాలోని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులందరి అభిప్రాయాలు, సమన్వయం లేకుండా స్వయంగా జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. మండలాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులకు ఎలాంటి సమాచారం లేకుండా తీసుకున్న నిర్ణయాలకు గుర్తింపు లేదని తెలిపారు.

**సర్పంచ్?ల సమస్యల పరిష్కారం కోసం..**



జిల్లాలో సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం ఫోరం నిరంతరం పనిచేస్తోందని సాయిరెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలు, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఫోరం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా జీపీల సమస్యలు, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఫోరం కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. పీసీసీ చీఫ్? మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కాంగ్రెస్? ఆర్మూర్? నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినయ్‌రెడ్డి, బాల్కొండ ఇన్?ఛార్జి సునీల్‌రెడ్డి తదితరులు సానుకూలంగా స్పందిస్తున్నారని ఫోరం ప్రతినిధులు తెలిపారు.

**పూర్తి మద్దతు ఉంది..**

అనంతరం ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ.. జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మునిపల్లి సాయిరెడ్డికి జిల్లాలోని అన్ని మండలాల సర్పంచ్‌ల మద్దతు ఉందని తెలిపారు. జిల్లాలోని 300 మందికి పైగా సర్పంచ్‌లు ఆయనకు అండగా ఉన్నారని, ఫోరం అధ్యక్షుడిగా ఆయనకు తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి అరికెల జనార్దన్, ఉపాధ్యక్షులు చింతం ఉమారాణి సంజీవ్, రూరల్ అధ్యక్షులు వాసు, మండలాల అధ్యక్షులు సుదర్శన్, భూమేశ్, శ్రీను, జలేందర్, రాజు, మోహన్, నీలిమా సాయగౌడ్, శ్రీనివాస్‌తో పాటు దాదాపు 25 మంది సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలి, వీక్లీ ఆఫ్, జాబ్ చార్ట్ అమలు చేయాలి

**- ఎం.సుధాకర్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**నిర్మల్ జిల్లా, ఆగస్టు 24(మీ వార్త న్యూస్)**

కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీలు ఎత్తివేయాలని, వీక్లీ ఆఫ్, సీ.ఎల్స్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టీ యూ సి ఐ ) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి, ప్రజావాణి కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లకు వీక్లీ ఆఫ్ లు సమగ్రంగా అమలు కావడం లేదన్నారు. అకౌంటెంట్లకు, వర్కర్లకు నైట్ డ్యూటీ లను కేటాయించి, వారిని తీవ్రమైన పనిభారానికి గురి చేస్తున్నారన్నారు. నాన్ టీచింగ్, వర్కర్లకు జాబ్ చార్ట్ కు మించి పని చేయిస్తున్నారన్నారు. ఒకవైపు వీక్లీ ఆఫ్ లు సరిగ్గా అమలు కాకపోవడం, జాబ్ చార్టుకు మించి పనిచేయించడం, ఇటీవల నైట్ డ్యూటీలు వేయడంతో , అకౌంటెంట్ లు, వర్కర్లు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. వర్కర్లందరికీ వారానికి ఒకరోజు తప్పకుండా సెలవు వర్తించేలా వీక్లీ ఆఫ్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన కనీస వేతనాలు కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు అమలయ్యేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ నిబంధనల మేరకు వీక్లీ ఆఫ్ లు వెంటనే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ కి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రాజన్న, కేజీబీవీ యూనియన్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు రూప, కవిత, నాయకులు లక్ష్మి, సుష్మ భాగ్యలక్ష్మి, సాహిదా, గంగామణి, కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ.

**తూప్రాన్ ఆగస్టు 24 మన మీ వార్త ప్రతినిధి.**

తుప్రాన్ మండల పరిధిలోని ఇమాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బక్క స్వరూప నవీన్ గౌడ్ గ్రామ ప్రజలకు డిజిటల్ రేషన్ కార్డులు గ్రామపంచాయతీ వద్ద పాలకవర్గంతోపాటు గ్రామస్తులు సమక్షంలో పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ రేషన్ కార్డులను తీసుకున్న సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీకి నాయకులకు ప్రభుత్వానికి ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



# గణేశ్ విగ్రహాల విక్రయాలు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**- బల్దియా కమిషనర్ వెంకన్న**

గణేశ్ విగ్రహాల తయారీ,విక్రయదారులతో టౌన్ ప్లానింగ్, పోలీస్ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ అధికారుల సమన్వయ సమావేశం....

ప్రధాన రహదారులు, డ్రైనేజీలపై విగ్రహాల విక్రయాలు చేపట్టవద్దు.....

విగ్రహాల విక్రయాలకు నగరంలో అనువైన ప్రాంతాల గుర్తింపు.....

విక్రయదారుల సూచనల మేరకు ఆయా ప్రాంతాల్లో కనీస సౌకర్యాల కల్పన.....

మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నగరంలో గణేశ్ విగ్రహాల విక్రయాలు ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గణేశ్ విగ్రహాల తయారీదారులు, విక్రయదారులు సహకరించాలని బల్దియా కమిషనర్ టి. వెంకన్న సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో బల్దియా టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు, గణేశ్ విగ్రహాల తయారీదారులు, విక్రయదారులతో కమిషనర్ వెంకన్న సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గణేశ్ విగ్రహాల విక్రయాల కారణంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రధాన రహదారులు, డ్రైనేజీలపై విగ్రహాలను ఏర్పాటు చేసి విక్రయించరాదని స్పష్టం చేశారు. ప్రజల





రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా గుర్తించిన అనువైన ప్రాంతాల్లో మాత్రమే విగ్రహాలను ఏర్పాటు చేసి విక్రయించాలని సూచించారు. గణేశ్ విగ్రహాల విక్రయాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ కోరారు. విక్రయదారులు, తయారీదారులు అధికారులు సూచించే నిబంధనలను పాటిస్తూ సహకరించాలని తెలిపారు. నగరంలో గణేశ్ విగ్రహాల విక్రయాలకు అనువైన ప్రాంతాలను అధికారులు గుర్తించినట్లు కమిషనర్ వెల్లడించారు. హన్మకొండలోని పద్మాక్షి మైదానం, హయగ్రీవాచారి గ్రౌండ్స్, ఉర్సు, ఓసిటీ మైదానం, ఖిలా వరంగల్‌లోని మైదానాలు, అలాగే తోట మైదానాలను అవసరానుసారం వినియోగించుకునేలా గుర్తించినట్లు తెలిపారు. గణేశ్ విగ్రహాల విక్రయదారుల సంఘం ప్రతినిధుల సూచనలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుని గుర్తించిన ప్రాంతాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ గణేశ్ విగ్రహాల విక్రయాలకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో విక్రయదారులకు అనుకూలంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విక్రయాలు క్రమబద్ధంగా, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా జరిగేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు, విక్రయదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ విక్రయదారులు తమ కార్యకలాపాలను నిర్వహించాలని, తద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ టి. వెంకన్న కోరారు.

ఈ సమావేశంలో బల్దియా సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,టౌన్ ప్లానింగ్ ఏ సి పి ఖలీల్ ట్రాఫిక్ సీఐలు సుజాత,వెంకన్న, రామకృష్ణ, లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎస్ఐలు టౌన్ ప్లానింగ్ అధికారులు, గణేశ్ విగ్రహాల తయారీదారులు, విక్రయదారుల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి నాటుబాములో సాధనం

పరకాల ప్రతినిధి మన మీ వార్త

రేగొండ పోలీసులు బాగిర్తిపేట ఆర్చ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వారిని పసునూటి రమేష్, వయస్సు 50 సంవత్సరాలు, బాగిర్తి పేట గ్రామం మరియు దేవరకొండ సారంగం, వయస్సు 53 సంవత్సరాలు, బాగిర్తి పేట గ్రామం, రేగొండ మండలంగా గుర్తించారు. వారిని తనిఖీ చేయగా మొత్తం 05 నాటు బాంబులు లభించాయి. అందులో రమేష్ వద్ద 04 నాటు బాంబులు, సారంగం వద్ద 01 నాటు బాంబు లభించాయి. పంచుల సమక్షంలో వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో నిందితులు తెలిపిన వివరాల ప్రకారం, కొద్ది నెలల క్రితం బుర్రకాయలగూడెం గ్రామానికి చెందిన బుర్ర మల్లయ్య వద్ద నుండి ఒక్కొక్కటి రూ.300/- చొప్పున మొత్తం 10 నాటు బాంబులను రూ.3,000/-




కు కొనుగోలు చేసి, చెరో 05 బాంబులు తీసుకున్నట్లు తెలిపారు.అడవి పందుల వేట కోసం సుమారు రెండు నెలల క్రితం నాటు బాంబులకు గొర్రె కసరు పూసి, మొక్కజొన్న గింజను ఉంచి, రాజనర్సయ్య వ్యవసాయ భూమి సమీపంలోని అడవి ప్రాంతంలో 05 నాటు బాంబులను అమర్చినట్లు తెలిపారు. తేదీ 22-08-2026 న గుడపల్లి గ్రామానికి చెందిన గుండె స్వర్ణలత రాజనర్సయ్య వ్యవసాయ భూమిలో కలుపు తీస్తుండగా, పొరపాటున కొడవలితో నాటు బాంబును తాకడంతో అది పేలి ఆమెకు గాయాలైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ ఘటన అనంతరం మిగిలిన నాటు బాంబులను దూరంగా ఉన్న చెరువులో పడవేయడానికి తీసుకెళ్తుండగా బాగిర్తి పేట ఆర్చ్ వద్ద పోలీసుల వాహన తనిఖీలు ఎదురయ్యాయని, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుబడినట్లు నిందితులు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న 05 నాటు బాంబులను పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తులో భాగంగా తదుపరి చర్యలు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ట్రాఫిక్ చర్యలు

**- ట్రాఫిక్ నియంత్రణకు సమన్వయంతో పటిష్ట చర్యలు**

**- పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సమన్వయంతో చర్యలు**

మన మీ వార్త ఆగస్టు24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాఠశాలకు వచ్చి వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, GWMC కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం వరంగల్ పబ్లిక్ స్కూల్ నుంచి రాజ్ హోటల్ వరకు పోలీస్, బల్దియా, రోడ్లు--భవనాల శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా పాఠశాల ప్రారంభం, ముగింపు సమయాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ట్రాఫిక్ భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా, వాహనాల వేగాన్ని నియంత్రించేలా అవసరమైన చర్యలు చేపట్టడం, ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా క్రమబద్ధీకరించడం,





అనవసరమైన క్రాస్ మూమెంట్స్‌ను నియంత్రించడం వంటి అంశాలను అధికారులు పరిశీలించారు.

అలాగే రహదారి మధ్యలో ఉన్న డివైడర్లను పరిశీలించి, విద్యార్థులు, పాదచారులు అనధికారికంగా రోడ్డు దాటే అవకాశం ఉన్న ప్రాంతాల్లో డివైడర్ ఓపెనింగ్స్‌ను మూసివేయడం, అవసరమైన చోట్ల మాత్రమే ఓపెనింగ్స్ ఉంచడం వంటి చర్యలపై చర్చించారు. పాఠశాల పరిసరాల్లో వాహనాల పార్కింగ్, పాఠశాల బస్సుల రాకపోకలు, పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను కూడా పరిశీలించారు.

విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా, పాఠశాల పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులు సూచించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ పెంచడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, డీసీపీ సెంట్రల్ జోన్ ధార కవిత, ఏసీపీ ట్రాఫిక్ సత్యనారాయణ, ఆర్అండ్‌బీ జిల్లా అధికారి, +ఔవీజ ఎస్ఈ రాజ్‌కుమార్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించినా చందుపట్ల కీర్తి రెడ్డి

పరకాల ప్రతినిధి మన మీ వార్త



గోరుకొత్తపల్లి: గోరుకొత్తపల్లి మండల కేంద్రంలో ఈరోజు ఆడిదల కనకా రెడ్డి సంవత్సరీక కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి , బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి హాజరై, కనకా రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఇటీవల పరమపదించిన తాటిశెట్టి ప్రమీల , దోబిల ఆగయ్య కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాదరా, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికిరణ్ , పెండ్యాల రాజు , జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పుల్యాల రాజు , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ గారు, మండల అధ్యక్షులు సూదనబోయిన విష్ణు యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి నెల్లి వేణు , సీనియర్ నాయకులు కరాబు బాపూరావు , రాచర్ల సదానందం , వంగటి రాంబాబు , బూత్ అధ్యక్షులు జోరు వీరస్వామి , సీనియర్ నాయకులు ఎంబాడి తిరుపతి , ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు ఈర్ల సదానందం , ఎంజాల రాకేష్ మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి పైపు లైన్ లకు శంకుస్థాపన



మీ వార్త ఆగస్టు 24 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ తన్వీర్ హుస్సేన్ వార్డులోని కుడ కుడ ఎస్సి కాలనిలో త్రాగునీటి పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర,జిల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకులు మహంకాళి సోమయ్య పుట్టిన రోజు వేడుకలు




మీ వార్త ఆగస్టు 24 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం.. సమాజ సేవకులు సూర్యాపేట శ్రీ వాసవి సేవాసమితి జిల్లా సభ్యులు సీనియర్ సిటిజన్ మహంకాళి సోమయ్య పుట్టిన రోజు వేడుక సోమవారం జిల్లా కేంద్రంలోనీ శ్రీ వాసవి సేవాసమితి కార్యాలయం లో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ మహంకాళి సోమయ్య సూర్యాపేట సీనియర్ సిటిజన్ లోఎన్నో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు.75 సంవత్సరాల వయసులోనూ కూడా నవ యువకుడిగా ఎన్నో సమాజసేవ కార్యక్రమాల్లో తనదైన శైలిలో పాల్గొంటున్నారని కొనియాడారు. శ్రీ వాసవి సమితి ఎల్లప్పుడూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సేవా సమితి ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్ మహంకాళి ప్రణీత్ సభ్యులు శ్రీరంగం రాము, పోలా లక్ష్మీ నారాయణ, తాటిశెట్టి హనుమంత్, చల్లా సత్యనారాయణ (కిరాణ) తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ కమిటీ

**- ధర్మారం, కంటాత్మకూర్, కౌకొండ, సర్వపూర్, రామకృష్ణాపురం గ్రామాల్లో**

**- కాంగ్రెస్ నూతన కమిటీల ఏర్పాటుకు కసరత్తు**

**- నడికూడ:లి టీపీసీసీ, డీసీసీ మరియు**

పరకాల ప్రతినిధి మన మీ వార్త



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మారం, కంటాత్మకూర్, కౌకొండ, సర్వపూర్, రామకృష్ణాపురం గ్రామాల్లో నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నికకు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి పేర్లను స్వీకరించిన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి

ఈ కార్యక్రమానికి జిల్లా అబ్జర్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లా రమేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోరిగెం స్వామి గార్లు హాజరయ్యారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి త్వరలో నూతన కమిటీలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, జిల్లా కార్యదర్శి బచ్చుటి మోహన్ రావు, జిల్లా సెక్రటరీ ముక్కెర సురేష్, నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల మాలహాల్ రావు, క్లస్టర్ ఇంచార్జిలు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, బూత్ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లినూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా ధర్మారెడ్డి..



పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామ బి సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి చిలువేరు వరలక్ష్మి - కిషన్ దంపతుల కుమార్తె లక్ష్మీశ్వేత - సందీప్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఈ వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే గారితో పాటు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా.. ఇద్దరి అరెస్టు

**- 56 క్వింటాళ్ల బియ్యం, వాహనం స్వాధీనం**

**కాసిపేట, ఆగస్టు 24 :(మన మీ వార్త మండల ప్రతినిధి)**



పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని దేవాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 56 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు మహీంద్రా బొలెరో పికప్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున దేవాపూర్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఉదయం సుమారు 4.30 గంటలకు ధర్మారావుపేట వైపు నుంచి కొండాపూర్ గ్రామం వైపు అనుమానాస్పదంగా వెళ్తున్న లిమహీంద్రా బొలెరో పికప్ వాహనం (టీజీ 24 టీ 1643)లిను ఆపి తనిఖీ చేశారు.
వాహనంలో ఒక్కోటి సుమారు 50 కిలోల బరువున్న 112 పీడీఎస్ బియ్యం సంచులు, మొత్తం 56 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.1.12 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. విచారణలో నాయిని సతీష్, అమరావతి ఉపేందర్‌గా గుర్తించారు. చుట్టుపక్కల గ్రామాల్లో కిలో రూ.16 చొప్పున పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి చెన్నూర్‌కు చెందిన కోడూరి శ్రీనివాస్‌కు విక్రయిస్తున్నట్లు నాయిని సతీష్ విచారణలో తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం నిందితులను, బియ్యాన్ని, వాహనాన్ని దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా దేవాపూర్ ఎస్సై ఎ. గంగారం మాట్లాడుతూ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించడం, కొనుగోలు చేయడం, విక్రయించడం, నిల్వ చేయడం లేదా అక్రమంగా రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి అక్రమ రవాణా లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## కేసీఆర్!: రాహుల్ రామకృష్ణ పోస్ట్ వైరల్

**హైదరాబాద్ :** టాలీవుడ్ విలక్షణ నటుడు రాహుల్ రామకృష్ణ ఎక్స్ వేదికగా చేసిన ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. తన రాజకీయ, సామాజిక అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు బయటపెట్టే రాహుల్... తాజాగా “చితి చివరిదాక... కేసీఆర్!” అని పోస్ట్ చేయడంతో ఈ వ్యవహారం రాజకీయంగా, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. పోస్ట్ ఏ సందర్భాన్ని పురస్కరించుకుని చేశారనే దానిపై స్పష్టత లేనప్పటికీ, సామాజిక మాధ్యమాల్లో దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. బీఆర్ఎస్ మద్దతుదారులు, కేసీఆర్ అభిమానులు ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ మద్దతు తెలుపుతుండగా, మరికొందరు నెటిజన్లు అతడిపై వైఖరిపై విమర్శలు గుప్పిస్తున్నారు. రాహుల్ రామకృష్ణ రాజకీయ అంశాలపై స్పందించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో జనసైనికుల నుంచి తీవ్ర స్థాయిలో ట్రోలింగ్ ఎదుర్కొన్నాడు. అలాగే గతంలో తెలంగాణలోని తాజా రాజకీయ పరిస్థితులపై కేసీఆర్, కేటీఆర్‌లను ట్యాగ్ చేస్తూ చేసిన పలు ట్వీట్లు కూడా తీవ్ర సంచలనం సృష్టించాయి. అర్జున్ రెడ్డి’, ‘గీత గోవిందం’, ‘బ్రోచేవారెవరురా’, ‘జాతి రత్నాలు’, ‘ఆర్ఆర్ఆర్’, ‘ఓం భీమ్ బుష్’ వంటి చిత్రాల్లో తన ప్రత్యేకమైన కామెడీ, సంభాషణలతో అలరించిన రాహుల్ రామకృష్ణ... నటుడిగానే కాకుండా రచయితగా కూడా మంచి గుర్తింపు పొందాడు.

## తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో ఆటో కార్మికుల సమ్మె విరమణ

**హైదరాబాద్ :** తెలంగాణవ్యాప్తంగా తలపెట్టనున్న ఆటోలు, క్యాబ్‌ల సమ్మెను విరమిస్తున్నట్లు ఆటో కార్మిక సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రకటించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు రవాణా శాఖ ఉన్నతాధికారులతో జేఏసీ నాయకులు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జేఏసీ తమ నిర్ణయంపై వెనక్కి తగ్గకపోతే ఆదివారం అర్ధరాత్రి 12 గంట నుంచి ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమ్మె మొదలయ్యేది. సమ్మె విరమణపై ఆటో కార్మిక సంఘాల జేఏసీ నేతలు ప్రకటించిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందన్నారు. ఆటో ఛార్జీల సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జీవో విడుదల చేస్తామన్నారు. ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామని సైతం హామీ ఇచ్చారు. అలాగే, ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ఓలా, ఉబర్‌ల తరహాలో ప్రభుత్వం తరఫునే సొంతంగా ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించేందుకు ఐటీ శాఖతో కలిసి పనిచేస్తామని శుభవార్త చెప్పారు. ఆర్టీసీ తరఫున ఈవీ ఆటోలను కొనుగోలు చేస్తారనేది కేవలం దుష్ప్రచారమేనని స్పష్టం చేశారు. ఆర్టీసీ ఎలాంటి ఈవీ ఆటోలు కొనుగోలు చేయడం లేదన్నారు. ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు సెప్టెంబర్ మొదటి వారంలో సంబంధిత ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ, ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు సమ్మెను విరమించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విజ్ఞప్తికి ఆటో సంఘాలు సానుకూలంగా స్పందించి సమ్మెను విరమించాయి. హైదరాబాద్‌లో ట్రాఫిక్, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆటో కార్మికుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చుకునేం దుకు (రెట్రోఫిట్మెంట్) ప్రతి ఆటోకు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు సాయం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. పాత ఆటోలను స్క్రాప్ చేసి కొత్తవి కొనుగోలు చేసేవారికి కూడా సహకరిస్తామని రవాణా శాఖ మంత్రి తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విధివిధానాలను త్వరలోనే రూపొందిస్తామని స్పష్టం చేశారు. 2015 తర్వాత ఆటో ఛార్జీలు పెరగకపోవడంతో, పెరిగిన ఇంధన, వాహన నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన ఆటో కార్మికుల కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, గ్రామీణ ప్రాంతాల ఆటో కార్మికులకు లబ్ధి చేకూరుస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.

# వరంగల్ జిల్లా ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు/వార్డు సభలు నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**- ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**- మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి.**

**మన మీ ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**






జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిలి ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు/వార్డు సభలులినిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి లిజిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు/వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
గ్రామ సభలు/వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం-8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గ్రామ సభ/వార్డు సభలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు. 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.
డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలని అన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం-7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రెండు రోజుల్లో నోటీసులు ఇవ్వడం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గ్రామ సభల విషయంలో తమరు ఇచ్చిన సూచనల మేరకు ఏర్పాట్లు చేయగలమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గణేష్, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# హన్మకొండ ఈ నెల 30న జరగనున్న నీట్(పీజీ)

**- 2026 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**మన మీ వార్త ఆగస్టు 24 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





ఈ నెల 30వ తేదీన జరగనున్న నీట్ (పీజీ)-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఈ నెల 30న జరగనున్న నీట్(పీజీ)-2026 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 30వ తేదీన జరగనున్న నీట్ (పీజీ)-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ఎన్ టి ఏ - నీట్ (పీజీ)-2026 కంప్యూటర్ బేస్డ్ పరీక్ష ఈ నెల 30వ తేదీ ( ఆదివారం)న ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందన్నారు.
ఈ పరీక్ష నోబెల్ టెక్నాలజీ అండ్ సొల్యూషన్స్ ( తిరుమల్ రెడ్డి కన్వెన్షన్ హాల్ ఎదురుగా, హైవే పక్కన హసన్ పర్తి), మోక్షిత్ కంప్యూటర్స్ ( పొద్దుటూరు గార్డెన్స్( రామారం, కరీంనగర్ రోడ్డు), అయాన్ డిజిటల్ జోన్ (ఫిల్టర్ బెడ్, వడ్డేపల్లి )కేంద్రాలలో జరుగుతుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణలో ముగ్గురు అధికారులను పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లుగా, ఒకరిని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిగా, ముగ్గురిని సిట్టింగ్ స్క్వాడ్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు.
పరీక్ష దృష్ట్యా కేంద్రాలలో తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉదయం 8:30 తరువాత పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులకు అనుమతి ఉండదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్త్ ఉండాలన్నారు. పరీక్ష జరుగుతున్న దృష్ట్యా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.
వైద్య సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిసిపి దార కవిత, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి గౌరీ శంకర్, ఎన్పీడీసీఎల్ ఏఈ అలేఖ్య, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాజు , ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్ అధికారులు, ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొలాం పీవీటీజీ కుటుంబాలకు పీఎం జన్మన్ ఇళ్లు మంజూరు చేయాలి

**- ప్రజావాణిలో ఆదిమ కులం సేవా సంఘం వినతి**

**కాసిపేట, ఆగస్టు 24 : (మన మీ వార్త మండల ప్రతినిధి)**




ఆదివాసీ గిరిజన తెగకు చెందిన కొలం పీవీటీజీ కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం ద్వారా పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ఆదిమ కొలం సేవా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఆత్రం మహేష్ కోరారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఈ మేరకు దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దాపూర్ కొలం గూడెం, పావులగూడెం తదితర కొలాం పీవీటీజీ గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న కుటుంబాలకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్మన్) ద్వారా అర్హులైన పీవీటీజీ కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అయితే దేవాపూర్ పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఇళ్ల పథకం ప్రయోజనాలు అందగా, ఆయా కొలాం గిరిజన గ్రామాల్లో పీఎం జన్మన్ పథకం ద్వారా ఇళ్లు మంజూరు కాలేదని తెలిపారు. దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలాం పీవీటీజీ గ్రామాల్లో పునఃసర్వే నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి పీఎం జన్మన్ పథకం ద్వారా పక్కా ఇళ్లు మంజూరు చేయాలని దరఖాస్తులో కోరారు.

## తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో ఆటో కార్మికుల సమ్మె విరమణ

**హైదరాబాద్ :** తెలంగాణవ్యాప్తంగా తలపెట్టనున్న ఆటోలు, క్యాబ్‌ల సమ్మెను విరమిస్తున్నట్లు ఆటో కార్మిక సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రకటించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు రవాణా శాఖ ఉన్నతాధికారులతో జేఏసీ నాయకులు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జేఏసీ తమ నిర్ణయంపై వెనక్కి తగ్గకపోతే ఆదివారం అర్ధరాత్రి 12 గంట నుంచి ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమ్మె మొదలయ్యేది. సమ్మె విరమణపై ఆటో కార్మిక సంఘాల జేఏసీ నేతలు ప్రకటించిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందన్నారు. ఆటో ఛార్జీల సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జీవో విడుదల చేస్తామన్నారు. ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామని సైతం హామీ ఇచ్చారు. అలాగే, ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ఓలా, ఉబర్‌ల తరహాలో ప్రభుత్వం తరఫునే సొంతంగా ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించేందుకు ఐటీ శాఖతో కలిసి పనిచేస్తామని శుభవార్త చెప్పారు. ఆర్టీసీ తరఫున ఈవీ ఆటోలను కొనుగోలు చేస్తారనేది కేవలం దుష్ప్రచారమేనని స్పష్టం చేశారు. ఆర్టీసీ ఎలాంటి ఈవీ ఆటోలు కొనుగోలు చేయడం లేదన్నారు. ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు సెప్టెంబర్ మొదటి వారంలో సంబంధిత ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ, ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు సమ్మెను విరమించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విజ్ఞప్తికి ఆటో సంఘాలు సానుకూలంగా స్పందించి సమ్మెను విరమించాయి. హైదరాబాద్‌లో ట్రాఫిక్, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆటో కార్మికుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చుకునేం దుకు (రెట్రోఫిట్మెంట్) ప్రతి ఆటోకు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు సాయం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. పాత ఆటోలను స్క్రాప్ చేసి కొత్తవి కొనుగోలు చేసేవారికి కూడా సహకరిస్తామని రవాణా శాఖ మంత్రి తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విధివిధానాలను త్వరలోనే రూపొందిస్తామని స్పష్టం చేశారు. 2015 తర్వాత ఆటో ఛార్జీలు పెరగకపోవడంతో, పెరిగిన ఇంధన, వాహన నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన ఆటో కార్మికుల కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, గ్రామీణ ప్రాంతాల ఆటో కార్మికులకు లబ్ధి చేకూరుస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.

# రైస్ మిల్లులో భారీ ధాన్యం కొరత.. రూ.18 కోట్ల విలువ

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
ఆగష్టు 24 మీ వార్త





వనపర్తి జిల్లా : పెబ్బేరు పట్టణంలోని సాయి గణేష్ రైస్ ఇండస్ట్రీస్ కార్యాలయంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 2022--23 రబీ సీజన్‌కు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో భారీగా కొరత ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం.తనిఖీల్లో 4,946.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొరత ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ధాన్యం విలువ సుమారు రూ.18,35,83,057గా అధికారులు లెక్కించినట్లు తెలిసింది. భారీ మొత్తంలో ధాన్యం నిల్వల్లో తేడా బయటపడటంతో పౌరసరఫరాల శాఖ అధికారులు రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధాన్యం నిల్వలు, మిల్లింగ్‌కు సంబంధించిన వివరాలను పరిశీలించినట్లు సమాచారం.భారీ కొరతపై ఆరా...ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయించిన అనంతరం దాని నిల్వలు, మిల్లింగ్, బియ్యం తిరిగి ప్రభుత్వానికి అప్పగింత వంటి అంశాలపై నిర్దిష్ట లెక్కలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో రికార్డుల్లో నమోదైన పరిమాణానికి, వాస్తవంగా ఉన్న నిల్వలకు మధ్య ఇంత భారీ వ్యత్యాసం ఎలా ఏర్పడిందనే అంశంపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.రికార్డులు.. స్టాక్‌పై ప్రత్యేక పరిశీలన... ధాన్యం కేటాయింపులు, మిల్లుకు చేరిన పరిమాణం, మిల్లింగ్ చేసిన ధాన్యం, ఉత్పత్తి అయిన బియ్యం, ప్రభుత్వానికి అప్పగించిన బియ్యం తదితర వివరాలను




అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ధాన్యం తరలింపునకు సంబంధించిన వాహనాల వివరాలు, రసీదులు, స్టాక్ రిజిస్టర్లు తదితర రికార్డులను కూడా క్రాస్‌చెక్ చేసే అవకాశం ఉంది.అధికారుల తనిఖీ...పౌరసరఫరాల శాఖ అధికారి ఎన్. అంజనేయులు ఆధ్వర్యంలో తనిఖీ జరిగినట్లు సమాచారం. భారీగా ధాన్యం కొరత గుర్తించిన నేపథ్యంలో తదుపరి చర్యలు ఏమిటన్నది అధికారుల నివేదిక అనంతరం స్పష్టమయ్యే అవకాశం ఉంది.అధికారుల నివేదికపై ఉత్కంఠ...రూ.18 కోట్లకు పైగా విలువైన ధాన్యం నిల్వల్లో తేడా ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో ఈ వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొరతకు కారణాలు ఏమిటి, బాధ్యులు ఎవరు, నిబంధనల ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకుంటారు, అన్న అంశాలపై అధికారుల పూర్తి నివేదిక కోసం వేచి చూడాలి..

# ఈ నెల 25న దర్శనం మరియు ఆర్జితసేవలు టికెట్లు విడుదల


సెప్టెంబరు నెలకు సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలు మరియు ఆర్జితసేవా టికెట్లు ఈ నెల 25న విడుదల

రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా టికెట్లు పొందే అవకాశం

ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ తితితి.టివిఎ.జిజా.ఐనీఐ.తిని ద్వారా కూడా టికెట్లు పొందే సదుపాయం.

టికెట్ల లభ్యతను బట్టి ఒక గంట ముందువరకు కూడా ఆర్జితసేవా టికెట్లు పొందే ఏర్పాటు

కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు



శ్రీశైలం : సెప్టెంబరు మాసానికి సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శనం మరియు ఆర్జితసేవా టికెట్లను రేపు (25.08.2026) విడుదల చేయనున్నట్లు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు సులభంగా ఆయా టికెట్లు పొందేందుకు వీలుగా 90శాతం టికెట్లను రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించడం జరుగుతోందన్నారు. మిగిలిన 10 శాతం టికెట్లను ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ తితితి.టివిఎ.జిజా.ఐనీఐ.తిని ద్వారా పొందవచ్చునని అన్నారు. అలాగే పరోక్షసేవాటికెట్లను కూడా మనమిత్ర వాట్సప్ మరియు ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునన్నారు. శ్రీశైలానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా సేవలను పరోక్షంగా జరిపించుకునే వీలుగా దేవస్థానం ఈ పరోక్షసేవలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడు తూ ఆయా పౌరసేవలను సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా సేవలను పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆయా సేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్‌గా ఈ వాట్సాప్ విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవాదాయశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ క్రమములో వాట్సాప్ ద్వారా శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయాభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన ఆయా 14 రకాల ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను కూడా పొందవచ్చునని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా దర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. తదుపరి వారాంతపు రోజులు, సెలవురోజులు మరియు సోమవారం, ఇతర పర్వదినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ రోజులలో ముందస్తు టికెట్లు దొరకని భక్తులు టికెట్ అందుబాటులో ఉండే మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో ఆయా టికెట్లను పొందవచ్చు. ఆయా సేవాటికెట్లు పొందినవారు విధిగా మనమిత్ర లేదా ఆన్‌లైన్ ద్వారా పొందిన టికెట్ కాపీని ( హార్డుకాపీ) మరియు ఆధార్ కార్డు ఒరిజినల్ లేదా జిరాక్స్ కాపీని తప్పని సరిగా తెచ్చుకోవలసివుంటుందన్నారు. ఆయా సేవాటికెట్లను స్కానింగ్ జరిపి సంబంధిత టికెట్లను ఒరిజినల్ ఆధార్ గుర్తింపు కార్డుతో సరిచూసిన తదుపరే భక్తులను ఆయా ఆర్జిత సేవలకు అనుమతించడం జరుగుతుందన్నారు. భక్తుల కోరిక మేరకు మరియు భక్తుల సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకుని ఆయా ఆర్జితసేవల ప్రారంభ సమయానికంటే ఒక గంట ముందు వరకు కూడా అందుబాటును బట్టి భక్తులు మనమిత్ర మరియు ఆన్‌లైన్ లో టికెట్లను పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలుచోట్ల మనమిత్ర వాట్సప్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇక యథావిధిగా ప్రతిరోజు ఉదయం గం.4.30లనుంచి సర్పదర్శనం (ఉచిత దర్శనం)ఉంటుందన్నారు.

# వసతి గృహాల్లో సకల సదుపాయాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి
హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ గోకుల్ నగర్ లోని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా వసతి గృహంలో ఉంటున్న విద్యార్థుల సంఖ్య గురించి ఆరా తీశారు, వారు ఎక్కడెక్కడి నుండి వచ్చారు,అలాగే వసతి గృహం లో ఉన్న సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అనంతరం సీసీ కెమెరాల పనితీరును, వంటకు ఉపయోగించే పప్పు దినుసులు, బియ్యం, గుడ్ల నాణ్యత ను పరిశీలించి వాటి సరఫరా గురించిన వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలకి వెళ్లి భోజన తయారీ తీరు గురించి తెలుసుకొని... విద్యార్థులతో మాట్లాడుతూ... ఈరోజు ఏం టిఫిన్ పెట్టారు...రుచికరంగా ఉందా అని కలెక్టర్ ఆరా అడిగారు కిచెన్ షెడ్ మరమ్మత్తు పనులు పురోగతి ని తెలుసుకొని పలు సూచనలను కలెక్టర్ తెలుపుతూ....వాటర్ పోవడానికి డ్రైనేజీ వ్యవస్థ బాగుండాలని... నీరు ఎక్కడ ఆగకుండా ఉండేలా చూడాలన్నారు.వర్షపు నీటి సంరక్షణకు కావాల్సిన చర్యలను చేపట్టాలన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను పరిశీలించి.... వసతి గృహంలో పరిసరాలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని,వసతి గృహ నిర్వాహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని వార్డెన్ కి తెలియజేశారు. అలాగే విద్యార్థులు కూడా బాగా చదువుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా... సమయాన్ని వృధా చేయకుండా...ఒక లక్ష్యం పెట్టుకొని అందుకు తగ్గట్టు గా కష్టపడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ

**కరీంనగర్ :** దళితుల సంక్షేమంపై చర్చహైదరాబాద్ లోని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్ అసెంబ్లీ భవనంలో సోమవారం షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ తొలి సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత సంక్షేమ పథకాల ప్రభావంపై సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు. ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, గృహ, భూ పంపిణీ, ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, విద్యా అవకాశాలు, ఉపాధి కల్పన వంటి అంశాలపై జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించాలని సమావేశం ప్రతిపాదించింది. ప్రభుత్వ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల నుంచి సమగ్ర వివరాలు తీసుకుని, అవసరమైతే జిల్లాల పర్యటనలు చేపట్టాలని సభ్యులు కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కె.మాణిక్ రావు, విజయుడు, కౌన్సిల్ సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యతోపాటు ఆయా సభల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ?సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 27 దరఖాస్తులను స్వీకరించారు. ?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా పరిష్కరించి పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు స్పందిస్తూ, వినతులను పరిష్కరించాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన ప్రధాన రహదారి

**మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన భారీ గుంతల్లో కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించకుండా పోతున్నాయి. దీంతో మలుపు వద్ద ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను శాశ్వతంగా పూడ్చడంతో పాటు, ప్రమాదకరమైన మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## 22ఏపై ప్రభుత్వమే చిత్తశుద్ధితో వుంది
## కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్ :** 22ఏ భూముల సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి అధికారులతో సమీక్షించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. కలెక్టర్, రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతున్నందున 22ఏ పరిధిలో ఉన్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుండగా ప్రతిపక్షాలు ధర్నాలు, ఆందోళనల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం విడ్డూరమన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసి భూదందాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 22ఏ బాధితుల పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళను వేధించిన వ్యక్తి అరెస్ట్

**కరీంనగర్ రూరల్ :** మమ్మక్కల్ గ్రామానికి చెందిన ఓ వివాహితను బెదిరించి లైంగికంగా వేధించిన సీతారాంపూర్‌కు చెందిన బైక్ మెకానిక్ మెడిదొడ్డి సాయికుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరిచయాన్ని ఆసరాగా చేసుకుని ఫోన్‌లు, మెసేజ్‌లు చేయడంతో పాటు భర్త లేని సమయంలో ఇంటికి వచ్చి బెదిరించి వేధించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలు, సాక్షుల వాంగ్మూలాలను సేకరించారు. పరారీలో ఉన్న సాయికుమార్ గణేష్‌నగర్‌లోని తన బైక్ మెకానిక్ షాపు వద్ద ఉన్నట్లు సమాచారం అందడంతో కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బాధితురాలికి భరోసా సెంటర్ ద్వారా సహాయం అందించి, వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## వెలుగులోకి “ ఖని “ ప్రయాణ ప్రాంగణం.

**గోదావరిఖని:** గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవతో వెలుగులోకి ప్రయాణ ప్రాంగణం రావడం పట్ల స్థానిక ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు సుందరంగా కనిపించే విధంగా ప్రయాణ ప్రాంగణం కు అడ్డుగా ఉన్న చెట్లను, దుకాణాలను తొలగించడం మూలంగా గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం అందరికీ కనిపించేలా విధంగా సుందరంగా తయారు చేశారు. ఇంతకు పూర్వము గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం భారీ చెట్ల మూలంగా, దుకాణాల సముదాయంతో ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు, ప్రజలకు కనిపించకపోవడంతో ప్రయాణ ప్రాంగణం ఎక్కడ ఉంది అని తెలిసేది కాదు ప్రస్తుతము ప్రయాణ ప్రాంగణం కు అడ్డుగా ఉన్న వాటిని తొలగించడంతో ప్రయాణికులకు, ప్రజలకు గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం అందరికీ కనిపించేలాగా రాత్రి పూట ఐమాక్స్ లైటింగ్‌తో సుందరంగా కనిపించేలాగా స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవ తీసుకున్నారు. ప్రయాణ ప్రాంగణం ముందు భారీ వాహనాలకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆటోలను సైతం ప్రయాణ ప్రాంగణానికి దూరంగా మార్చారు. గోదావరిఖని ప్రయాణికులకు ప్రయాణ ప్రాంగణం కనిపించేలాగా చేసిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు స్థానిక ప్రజలు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజినెస్

### మోనోషాక్ సస్పెన్షన్‌తో పల్సర్ 125, పల్సర్ 150.. ధర, ఫీచర్లు ఇవే



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో కొత్త పల్సర్ మోటార్ సైకిళ్లను దేశీయంగా లాంచ్ చేసింది. 125, 150 సీసీ సెగ్మెంట్లలో వీటిని ఆవిష్కరించింది. మోనోషాక్ సస్పెన్షన్, రైడ్‌మోడ్, ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్ వంటి ఫీచర్లను కొత్తగా జోడించింది. క్లాసిక్ మోడళ్లలో వెనుక భాగంలో ఉండే డ్యూయల్‌షాక్ సస్పెన్షన్ స్థానంలో మోనోషాక్ తీసుకురావడం ఇదే తొలిసారి. దీంతోపాటు క్రాల్‌టెక్ అనే కొత్త ఫీచర్‌ను జోడించారు. ట్రాఫిక్‌లో పదే పదే థ్రాటిల్ ఇవ్వాల్సిన అవసరం లేకుండా బైక్ నెమ్మదిగా కదిలేందుకు ఈ ఫీచర్ సహాయపడుతుంది. ఇంజిన్ ఆగిపోకుండా చూస్తుంది.

**పల్సర్ 150 ఫీచర్లు**

కొత్త పల్సర్ 150.. 13.6 బీహెచ్‌పీ పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. సింగిల్ డిస్క్, ట్విన్ డిస్క్ వేరియంట్లలో లభిస్తుంది. సింగిల్ డిస్క్ వేరియంట్‌లో రోడ్, రెయిన్, స్పోర్ట్– 3 రైడింగ్ మోడ్‌లు ఉంటాయి. కలర్ ఎల్‌సీడీ డిస్‌ప్లే ఇచ్చారు. ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, యూఎస్‌బీ టైప్–సీ ఛార్జింగ్ పోర్ట్ సదుపాయం ఉంది. ట్విన్ డిస్క్ వేరియంట్‌లో గూగుల్ మ్యాప్స్ నావిగేషన్‌తో కూడిన 5 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఇచ్చారు. ఎల్ఈడీ ఇండికేటర్లు, హజార్డ్ ల్యాంప్స్, ఇంటిగ్రేటెడ్ స్టార్టర్ జనరేటర్ సదుపాయాలు ఉన్నాయి. సింగిల్ సీట్, స్పోర్టీ స్ప్లిట్ సీట్ ఆప్షన్లతో లభిస్తుంది.

**పల్సర్ 125 ఫీచర్లు**

ఇక పల్సర్ 125 ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులోని ఇంజిన్ 11.7 బీహెచ్‌పీ పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. బేస్ వేరియంట్ కలర్ ఎల్‌సీడీ డిస్‌ప్లే, ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్ సదుపాయంతో వస్తోంది. మిడ్, టాప్ వేరియంట్లలో రోడ్, రెయిన్, స్పోర్ట్ రైడింగ్ మోడ్‌లు ఉన్నాయి. 5 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఉంటుంది. ఎల్ఈడీ ఇండికేటర్లు, హజార్డ్ లైట్లు, ఇంటిగ్రేటెడ్ స్టార్టర్ జనరేటర్ సదుపాయాలు ఉన్నాయి. ఈ వేరియంట్లలో స్టాండర్డ్‌గా టైప్–సి ఛార్జింగ్ పోర్ట్ సదుపాయం ఉంటుంది. సింగిల్ సీట్ లేదా స్ప్లిట్ సీట్ ఆప్షన్లతో లభిస్తుంది.

**పల్సర్ 150 ధర**

కొత్త పల్సర్ 150 ధర రూ.1.15 లక్షల (ఎక్స్‌షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. సింగిల్ డిస్క్ వేరియంట్ ధర రూ.1,15,233గా నిర్ణయించారు. ఇక ట్విన్ డిస్క్ సింగిల్ సీట్ ధర రూ.1,22,184, ట్విన్ డిస్క్ స్ప్లిట్ సీట్ వేరియంట్ ధర రూ.1,23,187గా కంపెనీ నిర్ణయించింది.

**పల్సర్ 125 ధర**

పల్సర్ 125 మొత్తం నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. బేస్ వేరియంట్ ధరను రూ.92,990గా నిర్ణయించారు. ఎస్‌టీడీ సింగిల్ సీట్ రూ.99,291, ఎస్‌టీడీ స్ప్లిట్ సీట్ రూ.1,00,288, ప్రీమియం స్ప్లిట్ సీట్ ధర రూ.1,04,318గా కంపెనీ పేర్కొంది.

# రెండు వారాల వరుస నష్టాలకు బ్రేక్..

# లాభాల్లో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్‌లు

లవరుసగా రెండు వారాలపాటు నష్టాలను చవిచూసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు సోమవారం జోష్ వచ్చింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు 2 శాతం వరకు తగ్గడంతో సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. ఇవాళ ఉదయం ట్రేడింగ్ మొదలైనప్పుడు, బీఎస్ఈ సెన్సెక్స్ 88 పాయింట్ల లాభంతో 77,629 వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 33 పాయింట్ల లాభంతో 24,285 వద్ద ట్రేడయ్యాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో రంగాల వారీగా చూస్తే మెటల్ షేర్లలో కొనుగోళ్ల సందడి కనిపించింది. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ దాదాపు 1 శాతం లాభపడింది. అదేవిధంగా నిఫ్టీ మీడియా, ఆయిల్, గ్యాస్, ఐటీ, ఆటో, ప్రైవేట్ బ్యాంకులు, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు కూడా సానుకూలంగా కదలాడుతున్నాయి. అయితే నిఫ్టీ హెల్త్‌కేర్, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, రియల్టీ రంగాల సూచీలు మాత్రం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. విశ్లేషకుల అంచనా ప్రకారం.. సమీప భవిష్యత్తులో నిఫ్టీ 24,200 నుంచి 24,600 పాయింట్ల మధ్య పరిమిత శ్రేణిలో కదలాడవచ్చు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలంగా ఉండటం, కంపెనీల ఫలితాలు మెరుగ్గా ఉండటం మార్కెట్‌కు మద్దతు ఇస్తున్నప్పటికీ, అధిక ముడి చమురు ధరలు, అంతర్జాతీయ ఉద్రిక్తతలు లాభాలకు అడ్డుకట్ట వేయవచ్చని వారు భావిస్తున్నారు. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 93 డాలర్ల వద్ద ఉండటం, పశ్చిమాసియా, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వంటి అంశాలు మార్కెట్‌పై ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# యూపీఐ సేవలకు పదేళ్లు..

# డిజిటల్ పేమెంట్స్‌లో విప్లవం

**న్యూఢిల్లీ:** యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు అందుబాటులోకి వచ్చి పదేళ్లు అవుతోంది. 2016, ఆగస్టు 25వ తేదీన యూపీఐ లావాదేవీలను ప్రభుత్వం లాంచ్ చేసింది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో.. యూపీఐ దశాబ్ధ కాలాన్ని అందుకున్నది. దేశీయ డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను బలోపేతం చేయడం యూపీఐ విధానం వెన్నుముకగా నిలుస్తోంది. 2016–17లో 1.78 కోట్లుగా ఉన్న వార్షిక యూపీఐ ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ .,. 2025–26 నాటికి 24,162 కోట్లకు చేరుకున్నది. దాదాపు 13 వేల రెట్లు లావాదేవీల సంఖ్య పెరిగిపోయిందని ఆర్థిక శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. అయితే ఇదే సమయంలో.. ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ 0.07 నుంచి 314 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఆర్థిక శాఖ తెలిపింది. ట్రాన్‌జాక్షన్ వాల్యూ సుమారు 4వేల రెట్లు అధికంగా పెరిగినట్లు అంచనా వేశారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్పీసీఐ)ని 2016లో లాంచ్ చేశారు. ఆర్బీఐ ఆధీనంలో ఎన్పీసీఐ పనిచేస్తుంది. ఇక భారతీయ డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థలో యూపీఐ ఓ ప్రత్యేక పేమెంట్ వ్యవస్థగా గుర్తింపు పొందింది. ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ 188 శాతం, ట్రాన్‌జాక్షన్ వాల్యూ 155 శాతం పెరిగినట్లు సీఏజీఆర్ ప్రకారం తెలిసింది. బ్యాంకింగ్ వ్యవస్థ మెరుగ్గా ప్రదర్శించడం వల్ల యూపీఐ వ్యవస్థ కూడా వృద్ధి చెందినట్లు తెలుస్తోంది. 2016లో యూపీఐ సేవలను కేవలం 44 బ్యాంకులు మాత్రమే ప్రారంభించాయని, కానీ జూలై 2026 నాటికి ఆ సంఖ్య 741కు చేరినట్లు తెలిసింది. 2026లో యూపీఐ ద్వారా సగటున రోజుకు సుమారు 66 కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. భారత డిజిటల్ పేమెంట్స్‌లో 2025–26 సీజన్‌కు యూపీఐ షేర్ 84 శాతంగా నిలిచింది. యూపీఐ విధానం ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైం పేమెంట్ సిస్టమ్‌గా గుర్తింపు పొందినట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి పేర్కొన్నది. ప్రస్తుతం యూపీఐ ప్లాట్‌ఫామ్ 11 దేశాల్లో ఆపరేషన్‌లో ఉన్నది. యూఏఈ, ఫ్రాన్స్, భూటాన్, శ్రీలంక, నేపాల్, సింగపూర్, మారిషెస్, ఖతార్, కంబోడియా, గ్రీస్, మాల్దీవులు ఈ విధానాన్ని వినియోగిస్తున్నాయి. 2016 ఆగస్టు నెలలో యూపీఐ ద్వారా 90 వేల లావాదేవీలు జరిగాయి. ఇక 2026 మే నెలలో లావాదేవీల సంఖ్య సగటున 2300 కోట్లకు పెరిగిటన్లు అంచనా వేశారు.

### టపాటపా 2 వికెట్లు కోల్పోయిన శ్రీలంక..

# భారత్ గుప్పిట్లో కొలంబో టెస్టు!



కొలంబో టెస్టులో భారత జట్టు పట్టుబిగించింది. దేవ్‌దత్ పడిక్కల్(117), ధ్రువ్ జురెల్(115 నాటౌట్) శతకాలతో తొలి ఇన్నింగ్స్‌ను 503/9 వద్ద డిక్లేర్ చేసిన టీమిండియా.. రెండు కీలక వికెట్లతో శ్రీలంకను ఒత్తిడిలో పడేసింది. వర్షం అంతరాయం నడుమ కొన్ని ఓవర్లే సాధ్యపడడంతో లంక బతికిపోయింది. ప్రస్తుతం 494 పరుగుల ఆధిక్యంలో ఉన్న గిల్ సేన బౌలర్లు విజృంభిస్తే మూడో రోజు మ్యాచ్‌ను శాసించడం ఖాయం. టెస్టు సిరీస్‌పై కన్నేసిన భారత జట్టు కొలంబోలో పటిష్ట స్థితిలో నిలిచింది. రెండో రోజూ మిడిలార్డర్ మెరుపులతో భారీ స్కోర్ చేసిన టీమిండియా.. మ్యాచ్‌ను తమ గుప్పిట్లోకి తీసుకుంది. ధ్రువ్ జురెల్(115 నాటౌట్), రిషభ్ పంత్(117) మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌ను 5039 వద్ద డిక్లేర్ చేసిన గిల్ సేనకు బౌలర్ల విజృంభణ తోడైంది. ఆఖరి సెషన్‌లో శ్రీలంకను దెబ్బకొడుతూ ప్రసిధ్ కృష్ణ(1–1), మానవ్ సుతార్(1–6) చెరొక వికెట్ తీశారు. ఓపెనర్ లహిరు ఉదార(1)ను ప్రసిధ్ బోల్తా కొట్టించగా.. ప్రభాత జయసూర్య(2)ను ఎల్బీగా పెవిలియన్ పంపాడు మానవ్. దాంతో.. రెండోరోజు ఆట ముగిసే సరికి కమిల్ మిశారా (5 నాటౌట్) క్రీజులో ఉండగా 8 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది లంక. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు ఇంకా 495 పరుగులు వెనకబడి ఉంది.

**పంత్, జురెల్ దూకుడు**

ఓవర్‌నైట్ స్కోర్ 300/5తో రెండో రోజు ఆట ఆరంభించిన టీమిండియా.. ధ్రువ్ జురెల్(115 నాటౌట్) సెంచరీ, రిషభ్ పంత్(63) అర్ధ శతకంతో భారీ స్కోరందించారు. లంక బౌలర్లను విసిగెత్తించిన ఈ జోడీ.. శతక భాగస్వామ్యంతో విరుచుకుపడింది. ప్రత్యర్థి పేస్, స్పిన్ బౌలర్లపై పంత్ ఎదురుదాడికి దిగగా.. జురెల్ తన స్టయిల్లో దంచేశాడు. టీ బ్రేక్ అనంతరం.. వర్షంతో ఆట ఆలస్యంగా మొదలైనా.. జురెల్ టెస్టుల్లో రెండో సెంచరీ సాధించాడు. అతడి వంద కోసం ఎదురు చూసిన కోచ్ గౌతం గంభీర, కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. 504జ9 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. లంక బౌలర్లలో ఫెర్నాండో నాలుగు వికెట్లు తీయగా.. జయసూర్య, నువాంత తలా రెండేసి వికెట్లు, లహిరు కుమార ఒక వికెట్‌తో రాణించారు.

## మైదానంలో గొడవ.. యశస్వి, ఫెర్నాండోకు భారీ జరిమానా..!

భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ అసితా ఫెర్నాండో లు భారీ మూల్యం చెల్లించారు. కొలంబో టెస్టులో తొలి రోజు మైదానంలో గొడవ పడినందుకు ఇద్దరికి భారీ జరిమానా పడింది. ఐసీసీ కోడ్ ఉల్లంఘనకు పాల్పడినందున యశస్వీ, ఫెర్నాండో మ్యాచ్ ఫీజులో కోత విధించింది. మ్యాచ్ రిఫరీ ఫిర్యాదు మేరకు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది ఐసీసీ. ఐసీసీ నియమావళిని ఉల్లంఘించినందుకు భారత క్రికెటర్ యశస్వీ జైస్వాల్, శ్రీలంక పేసర్ అసితా ఫెర్నాండోకు భారీ జరిమానా పడింది. కొలంబో టెస్టులో రోజైన ఆదివారం.. మైదానంలో గొడవకు దిగిన ఇద్దరూ రిఫరీ ముందు తమ పొరపాటును అంగీకరించారు. దాంతో.. మరోసారి ఇలాంటి తప్పిదానికి పాల్పడకుండా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది ఐసీసీ. లెవల్ 1 నిబంధనను అతిక్రమించినందుకు ఊహించినట్టుగానే వీరికి ఫైన్‌తో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది ఐసీసీ.



**జరిగింది ఇది..**

కొలంబో టెస్టులో ఓపెనర్ కేఎల్ రాహుల్ విఫలమైనా.. యశస్వీ జైస్వాల్ క్రీజునంటుకున్నాడు. అర్ధ శతకానికి చేరువైన అతడిని అసితా ఫెర్నాండో ఔట్ చేశాడు. 45 పరుగుల వద్ద యశస్వీ వికెట్ తీసిన లంక పేసర్.. మాటల యుద్ధానికి తెరతీశాడు. దాంతో, యశస్వీకి కోపమొచ్చింది. పెవిలియన్ వెళ్లాల్సిన అతడు.. 'ఏం అన్నావు' అంటూ గుర్రుగా ఫెర్నాండో వైపు నడిచాడు. ఫెర్నాండో సైతం తగ్గకపోవడంతో వీరిద్దరి మధ్య గొడవ పెద్దదయ్యేలా కనిపించింది. అయితే.. పరిస్థితిని గమనించిన లంక కెప్టెన్ ధనుంజయ డిసిల్వా ఇద్దరిని నిలువరించి దూరం పంపించేశాడు. పడిక్కల్(117) సెంచరీతో తొలి రోజును టీమిండియా 300/5తో ముగించిన విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

### రెండేళ్లకు పిలుపు.. భారత సిరీస్‌తో 'స్వీట్ మ్యాంగోస్' పేసర్ పునరాగమనం..!




ఐపీఎల్‌లో 'స్వీట్ మ్యాంగోస్' పోస్ట్‌తో వైరలైన అఫ్గనిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ అంతర్జాతీయ పునరాగమనానికి వేళైంది. ఫిట్‌నెస్ సమస్యల కారణంగా ఆసియా కప్ టోర్నీకి దూరమైన ఈ స్పీడ్‌స్టర్ భారత పర్యటనకు ఎంపికయ్యాడు. త్వరలో జరుగనున్న మూడు టీ20ల సిరీస్‌కోసం అతడు ఇండియా వస్తున్నాడు. రెండేళ్లుగా జట్టుకు దూరమైన అతడు తనకు అచ్చొచ్చిన నేలపై చెలరేగిపోవాలని భావిస్తున్నాడు. అఫ్గనిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ అంతర్జాతీయ క్రికెట్‌లో పునరాగమనం చేయనున్నాడు. దాదాపు రెండేళ్ల క్రితం చివరి టీ20 సిరీస్ ఆడిన నవీన్.. భారత పర్యటనకు ఎంపికయ్యాడు. త్వరలో జరుగనున్న మూడు టీ20ల సిరీస్‌తో అతడు మళ్లీ అఫ్గన్ జెర్సీతో కనిపించనున్నాడు. గాయం నుంచి కోలుకొని.. దేశవాళీ క్రికెట్‌లో రాణించిన ఈ ఎడమచేతివాటం పేసర్ రాకతో కాబూలీ బౌలింగ్ దళం పటిష్టంగా మారింది. అలానే అనుభవజ్ఞుడైన గుల్బదిన్ నబీ ఎంపికతో మిడిలార్డర్‌లో బ్యాటింగ్ కష్టాలు తొలగినట్టే. 2023 వన్డే ప్రపంచకప్ అనంతరం నవీన్ 50 ఓవర్ల ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇక కెప్టెన్‌గా ఇబ్రహీం జద్రాన్‌కు ఇదే మొదటి సిరీస్. అలానే అన్‌క్యాప్డ్ బ్యాటరైన నూర్ రహమాన్ బ్యాకప్ వికెట్ కీపర్‌గా స్క్వాడ్‌లోకి వచ్చాడు. ఎప్పటిలానే స్పిన్ విభాగంలో.. నలుగురికి చోటు దక్కింది. మాజీ సారథి రషీద్ ఖాన్, నబీ, నూర్ అహ్మద్, ఖరోటిలు భారత బ్యాటర్లను ఇరుకున పెట్టే అవకాశముంది. సెప్టెంబర్ 13, 15, 17వ తేదీల్లో టీ20 మ్యాచుల్లో భారత్, అఫ్గనిస్థాన్ తలపడనున్నాయి. అఫ్గనిస్థాన్ స్క్వాడ్ : ఇబ్రహీం జద్రాన్(కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్(కెప్టెన్), నూర్ రహమాన్(వికెట్ కీపర్), సెదీకుల్లా అటల్, డార్విష్ రసూలి. అజ్మతుల్లా ఒమర్‌జాయ్, గుల్బదిన్ నబీ, మొహమ్మద్ నబీ, రషీద్ ఖాన్, నాన్‌గ్యాల్ ఖరోటి, నూర్ అహ్మద్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, అబ్దుల్లా అహ్మద్జాయ్, నవీన్ ఉల్ హక్.

# 'ఇరుముడి' బాక్సాఫీస్ ప్రభంజనం.. 2026లో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన తెలుగు సినిమా!

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద తన జోరును ఏమాత్రం తగ్గించడం లేదు. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి భారీ స్పందన అందుకుంటున్న ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా.. వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ దూసుకుపోతోంది. ఇప్పటికే తొలి వీకెండ్‌లోనే రూ.80 కోట్ల గ్రాస్ మార్క్‌ను అత్యంత వేగంగా అందుకున్న ప్రాంతీయ చిత్రాల్లో ఒకటిగా నిలిచిన ఈ సినిమా.. తాజాగా మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. 'ఇరుముడి' 2026లో విడుదలైన తెలుగు సినిమాల్లో తొలి ఆదివారం అత్యధిక మంది ప్రేక్షకులు థియేటర్లకు వచ్చిన చిత్రంగా నిలిచింది. ఫుట్‌ఫాల్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డు నమోదు చేయడం ఇప్పుడు టాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ఈ ఘనతను టికెట్ ధరల పెంపు లేకుండానే, అలానే హాలీడేస్ కూడా లేని సమయంలో ఈ ఘనత సాధించడం విశేషం. సాధారణ టికెట్ ధరలతోనే ప్రేక్షకులు భారీ సంఖ్యలో థియేటర్లకు రావడం 'ఇరుముడి'పై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్, మౌత్ పబ్లిసిటీ 'ఇరుముడి'కు ప్రధాన బలంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు సిఫార్సు చేయడంతో థియేటర్లకు వచ్చే వారి సంఖ్య మరింత పెరిగినట్లు తెలుస్తోంది. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషనల్ సన్నివేశాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. దీంతో కేవలం ఓపెనింగ్ వీకెండ్‌కే పరిమితం కాకుండా.. లాంగ్ రన్‌లోనూ సినిమా భారీ వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరుస రికార్డులతో దూసుకుపోతున్న 'ఇరుముడి'.. రవితేజ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే దిశగా పయనిస్తోంది. ఇప్పటికే ఓపెనింగ్ వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా.. సోమవారం నుంచి కూడా బాక్సాఫీస్ వద్ద అదే జోరును కొనసాగిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రేక్షకుల సపోర్ట్ ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఈ సినిమా మరిన్ని బాక్సాఫీస్ మైలురాళ్లను అందుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. 'ఇరుముడి' చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. ఎమోషన్, యాక్షన్ అంశాలను సమతూకంగా మేళవిస్తూ ఆయన తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రవితేజతో పాటు సినిమాలో సాయి కుమార్, ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర కీలక పాత్రలు పోషించారు.మొదటి వీకెండ్‌లోనే రూ.80 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం, ఇప్పుడు 2026లో అత్యధిక తొలి ఆదివారం ఫుట్‌ఫాల్స్ నమోదు చేసిన తెలుగు చిత్రంగా నిలవడం ద్వారా 'ఇరుముడి' బాక్సాఫీస్ రన్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.




# సర్దార్ 2 ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే.. ఆసక్తి రేకెత్తిస్తోన్న కార్తీ లుక్

కోలీవుడ్ నటుడు కార్తీ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం సర్దార్. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 వస్తుందని తెలిసిందే. మిషన్ కంబోడియా నేపథ్యంలో సాగే సర్దార్ 2 లో తంగలాన్ ఫేం మాళవిక మోహనన్, అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సి.ఎస్ ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మ్యూజికల్ ప్రమోషనల్ అప్‌డేట్ వచ్చింది. సర్దార్ 2 మీుఎఆశ్రీఎవవతీఝ ఫస్ట్ సింగిల్‌ను రేపు లాంచ్ చేయనున్నట్టు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. పోస్టర్‌లో కార్తీ మురుగన్ శూలాన్ని చేతపట్టుకొని ఉండగా.. మరోవైపు నెమళ్లను చూడొచ్చు. తాజా లుక్ సాంగ్ ఎలా ఉండబోతుందని క్యూరియాసిటీ పెంచేస్తుంది. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని పాన్-ఇండియా స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సర్దార్ 2ను కథానుగుణంగా కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో చిత్రీకరించేలా ప్లాన్ చేసిందట పీఎస్ మిత్రన్ టీం.



# ది ప్యారడైజ్ ప్రమోషన్స్ టైం.. గెట్ రెడీ అంటోన్న నాని టీం..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ (౧౧ఙు ౹ాూ=ూణ×ూజు). దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మోహన్ బాబు, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన నాని, మోహన్ బాబు పోస్టర్లు, గ్లింప్స్ తోపాటు టీజర్ సినిమాపై హైప్ పెంచేస్తున్నాయి. ది ప్యారడైజ్‌పై ఇప్పటికే రెండు రిలీజ్ డేట్స్‌లో మార్పులు చేశారని తెలిసిందే. ఫైనల్‌గా సెప్టెంబర్ 24న 2026 గ్రాండ్‌గా విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదలకు ఇంకో నెల మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో నాని టీం ఇక ప్రమోషనల్ ప్లాన్‌తో బిజీగా మారబోతుందన్న వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. కీర్తి సురేశ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్ త్వరలో విడుదల చేయనున్నారు. ఈ సాంగ్ లాంచ్‌తో ప్రమోషనల్ ప్లాన్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానున్నఈ మూవీలో నాని నయా అవతార్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పించడం ఖాయమని రషెష్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. మొత్తానికి త్వరలోనే నాని టీం ప్రమోషన్స్ షురూ కాబోతున్నాయన్న వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు గురి చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ జాగా మనదే.. అంటూ గూస్‌బంప్స్ తెప్పించే డైలాగ్‌తో షురూ అయిన ది ప్యారడైజ్ టీజర్లో మే ప్యారే ప్యారడైజ్ వాసియో అంటూ మోహన్ బాబు స్టైలిష్ ఎంట్రీ ఇవ్వగా.. సర్కార్ ఉన్నది ఈ దొరల కోసమా..? జనం కోసమా..? అంటూ సాగే సంభాషణలు.. మరోవైపు చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా.. కాకే దాని మీద గుర్తు అంటూ..నాని ఓ జాతికి నాయకత్వం వహించే నాయకుడిగా అదిరిపోయే యాక్టింగ్‌తో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని టీజర్ చెప్పకనే చెబుతోంది. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్‌లో నటిస్తుండగా.. కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# భూలోకంలో బాయ్స్ వదులుతారా?.. ఫుల్ ఫన్‌గా ట్రైలర్

అల్లరి నరేష్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. కామెడీ గోస్ కాస్మిక్ అన్నది ట్యాగ్‌లైన్ ఈ సినిమాకు చంద్రమోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్-- హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, టీజర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీని తలపిస్తోంది. ఇంద్రలోకం నుంచి భూలోకానికి వచ్చిన రంభ, ఊర్వశి, మేనక ఎలాంటి ఇబ్బందులు పడ్డారనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కాగా.. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతమందిస్తున్నారు. ఈ మూవీలో నరేష్ వీకే, వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబరు 4న గ్రాండ్ రిలీజ్ కానుంది.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512